


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 28 | మే | 2025 | పేజీలు : 19











## ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో

# కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి

సూర్య ఉమ్మడి బ్యూరో, మే 27, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మిగతా 2లో..

90 శాతం ధాన్యం సేకరణ పూర్తి

ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు 12184 కోట్లు చెల్లించాం

గతంలో ఎన్నడు లేని విధంగా ఈసారి అత్యధికంగా

64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వినియోగించుకోవాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు

పేదలకు చుట్టంలా భూభారతి చట్టం

జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని మండలాలలో

రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి

29 30 తేదీల్లో జిల్లాల ఇంచార్జ్ మంత్రులు

సంబంధిత జిల్లాలో పర్యటించాలి

అకాల వర్షాలతో పంట నష్టపోయిన

రైతుల పంట వివరాలు సమర్పించాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

---

## మల్లెపూలతో నాగేంద్రునికి

# ప్రత్యేక అలంకరణ



గీసుగొండ మే 27 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ఊకల్ హవేలీ లోని ప్రసిద్ధమైన శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నాగేంద్ర స్వామికి మల్లెపూలతో ప్రత్యేక అలంకరణ చేశారు.మంగళవారం స్వామివారికి ప్రత్యేక రోజు సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి పలు రకాల అభిషేకాలు,అర్చనలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శన చార్యులు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసినట్లు పేర్కొన్నారు.



2 లో

# చిన్నబోయిన కాళేశ్వరం

సరస్వతి ఘాట్ వద్ద నిశ్శబ్ద వాతావరణం ...నిర్మానుష్యంగా గోదావరి పరిసరాలు

పుష్కరాలు ముగియడంతో తగ్గిన భక్తుల రద్దీ... సామాగ్రిని తరలిస్తున్న అధికార యంత్రాంగం

## ఆ... అమ్మ ...కళ్ళలో... ఆనందం

కష్టానికి దక్కిన ఫలితం

నిరుపేద కుటుంబంలో విద్యా కుసుమం

భూపాలపల్లి జిల్లా వాసి వెంపటి కుష్వంత్ అద్భుత ప్రతిభ


ఎయిమ్స్ న్యూఢిల్లీ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్

సైన్స్ పీజీ ఎంట్రెన్స్ లో 9వ ర్యాంకు

జనరల్ మెడిసిన్ చేయడమే లక్ష్యం కుష్వంత్

నాకోసం కష్టపడ్డ అమ్మకు జీవిత కాలం రుణపడి ఉంటా

5 లో



## ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో

# కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలి



మొదటి పేజీ తరువాయి..

సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు పి.ప్రావిణ్య , డాక్టర్ సత్య శారద, రాహుల్ శర్మ, రిజ్వాన్ భాషా షేక్, దివాకర టీఎస్, అద్వైత్ కుమార్ సింగ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చెయ్యడాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసి పోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని తెలిపారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ అసత్య ఆరోపణలు బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికోట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని తెలిపారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు.జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు. వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని తెలిపారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించారు. భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని మండలాలలో నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జరగకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు. తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు.₹డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే 26 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు.ధాన్యం రవాణా



నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హామాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు.రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశ మని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జరగవద్దని అన్నారు. ₹ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

# చిన్నబోయిన కాళేశ్వరం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి కాళేశ్వరం/ మే 27 మేజర్ న్యూస్: దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు ముగియడంతో చిన్న పోయింది. ఈనెల 15 నుండి 26 వరకు 12 రోజులపాటు కొనసాగిన





పుష్కరణ సందర్భంగా లక్షలాదిమంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని పునీతులయ్యారు. 12వ రోజు



మంగళవారం పూర్ణాహుతి నక్షత్రమాల హారతి కార్యక్రమంతో పుష్కరాలు ముగిసాయి. బుధవారం ఉదయం నుండి కాళేశ్వరానికి భక్తులు రాక తగ్గింది. దీంతో ఆలయ పరిసరాలు సరస్వతి ఘాట్ గోదావరి పరివాహక ప్రాంతమంతా నిర్మానుషంగా కనిపించింది.12 రోజులపాటు ఇసుక వేస్తే రాలనంత జనం లక్షలాదిగా తరలివచ్చారు. పుష్కర ఘట్టం ముగియడంతో భక్తుల కోసం ఏర్పాటుచేసిన వివిధ రకాల సామాగ్రిని అధికారులు తరలిస్తున్నారు.



## రాష్ట్ర అవతరణ వేడుకలను విజయవంతంగా నిర్వహిద్దాం

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 27, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో విజయవంతంగా నిర్వహిద్దామని జిల్లా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ వై. వి. గణేష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోనే కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ వై వి గణేష్ మాట్లాడుతూ జూన్ రెండో తేదీన నిర్వహించే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. వేడుకల ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె.నారాయణ, సంబంధిత శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి.. పేదల పెన్నిధి

### ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి కృతజ్ఞతలు

### జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి



చెన్నారావుపేట , మే 27 , మేజర్ న్యూస్ సూర్య : సీఎం సహాయనిధి పేదల పెన్నిధని జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పాపయ్య పేట గ్రామానికి చెందిన కంచ శిరీష వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూ రైంది. ఈ మేరకు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు 58,000 రూ . సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.మంజూరు కోసం సహకారాలు అందించిన సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి వీరస్వామి, మాజీ ఎంపీటీసీ రామచంద్రు, మొర్రి వీరస్వామి, మాజీ వార్డ్ మెంబర్ కన్నం వెంకన్న, మండల రవి, ఉప్పరి కొమురయ్య, కన్నం కుమార్, కుండె కుమార్ స్వామి, బానోతు పంతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థినిని సన్మానించిన అల్లం బాలకిషోర్ రెడ్డి

### కోర్సు పూర్తయ్యేవరకు అండగా ఉంటానని హామీ



గీసుగొండ మే 27 మేజర్ న్యూస్ (సూర్య) ఎంబిబిఎస్ విద్యార్థినికి ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి అండగా నిలిచారు.మండలంలోని మచ్చాపురం గ్రామానికి చెందిన నమిండ్ల రవి కూతురు సుష్మ స్వరాజ్ ఎంబీబీఎస్ చదువుల కోసం ఇటీవల కాలంలో రూ.50వేల రూపాయలు ఆర్థిక సహాయంగా ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి అందచేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని సుష్మా స్వరాజ్ అల్లం బాలకిషోర్ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలవగా సుష్మ స్వరాజ్ ను ఆశీర్వదించి ఎంబిబిఎస్ నాలుగు సంవత్సరాల కోర్సు పూర్తయ్యే వరకు ఖర్చులను భరిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో అల్లంరెడ్డి,వీరగోని రాజ్ కుమార్,డోలే చిన్ని ,మంద రమేష్,కూనూరు వీరభద్రం, ఎంబాడి పరమేష్,ఎంబడి

## విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

### రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద



గీసుగొండ మే 27 మేజర్ న్యూస్ (సూర్య): విత్తనాలను అధిక ధరలకు అమ్మితే ఫర్టిలైజర్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరించారు.మంగళవారం నర్సంపేట పట్టణం లోని పరమేశ్వర విత్తన విక్రయ దుకాణం,ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, రసీదు పుస్తకాలు, ధరల పట్టిక, తూకం యంత్రం, విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. గీసుగొండలో మండల కేంద్రంలోని రాశి సీడ్స్ కంపెనీ గోడౌన్ ను తనిఖీ చేసి గోడౌన్ స్టోరేజ్ పాయింట్ నుండి ఉమ్మడి వరంగల్, ఖమ్మం,కరీంనగర్ జిల్లాలకు పంపిణీ ప్రక్రియ ను స్టాక్, రసీదులు,బిల్లులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, సంబంధిత కంపెనీ పేరుతో రసీదు తప్పనిసరిగా రైతులకు అందించాలని ఆదేశించారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఏడీఏ దామోదర్, వ్యవసాయ అధికారులు కృష్ణ,హరి ప్రసాద్ బాబు,తదితరులు ఉన్నారు.



## భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్ నేషనల్ హై వే భూసేకరణ ప్రక్రియ పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 27, మేజర్ న్యూస్ సూర్య: గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్ నేషనల్ హై వే భూసేకరణ ప్రక్రియ పై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గౌరవెల్లి ప్రాజెక్టు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ గురించి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, పరకాల నియోజకవర్గ పరిధిలో గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే భూసేకరణ ప్రక్రియ పురోగతి పై పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూసేకరణ మొదటి దశ లో గుర్తించిన రైతులకు జూన్ 30నాటికి పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రాంతాల్లో రైల్వే శాఖకు అందించాల్సిన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. భూసేకరణ అయిన రైతులకు పరిహారం అందించాలని పేర్కొన్నారు. సమావేశంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ డీఈ చైతన్య, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, నేషనల్ హైవే అధికారులు, తహసీల్దార్లు విజయ లక్ష్మీ, జ్యోతి, వరలక్ష్మి దేవి, జగన్ మోహన్ రెడ్డి, బావ్ సింగ్, సత్యనారాయణ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## తండ్రి ఆస్తి కుమారుడికి ఇవ్వాల్సిందే

### న్యాయం జరిగేవరకు అండగా ఉంటాం

### టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య

### ఎన్.ఎచ్.ఆర్.సి వరంగల్ జిల్లా చైర్మన్ గంగుల అశోక్

### తండ్రి ఆస్తి వాటా కోసం తనయుడి పోరాటం

### గ్రామ పంచాయతీ ఎదుట కొనసాగుతున్న దీక్ష

### పార్టీలకతీతంగా దీక్షకు సంఘీభావం

గీసుగొండ మే27 మేజర్ న్యూస్ (సూర్య): తండ్రి ఆస్తి వాటా కోసం పోరాటం చేస్తున్న కుమారుడు మిట్టపల్లి అరవింద్ కు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య,ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి వరంగల్,హనుమకొండ జిల్లా చైర్మెన్ లు గంగుల అశోక్,దుబాసి నవీన్ అండగా నిలిచారు.వివరాల్లోకి వెళితే మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన మిట్టపల్లి అరవింద్





తన తండ్రికి చెందిన ఆస్తికోసం గ్రామపంచాయతీ ఎదుట చేపట్టిన దీక్ష రెండో రోజుకు చేరింది.అరవింద్ తండ్రి శ్రీనివాస్ 2007 సంవత్సరంలో మరణించాడు.తన తండ్రికి రావలసిన ఆస్తిని ఇవ్వకుండా పెద్దనాన్న,చిన్న నాన్న ఇవ్వకుండా అడ్డు పడుతున్నారని అరవింద్ ఆవేదన వ్యక్తం చేశారు.దీక్ష చేపట్టిన వీరికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య,ఎన్ హెచ్ ఆర్ సి వరంగల్,హనుమకొండ జిల్లా చైర్మన్లు గంగుల అశోక్ నవీన్ లు అండగా నిలిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిట్టపల్లి శ్రీనివాస్ మృతిచెందగా అతని కుమారుడు మిట్టపల్లి అరవింద్ కు ఆస్తిలో వాటా ఇవ్వకుండా చిన్నాన్న,పెద్దన్న కరుణాకర్,రాజు అడ్డు తగులుతూ ఇబ్బంది లకు గురి చేస్తున్నారని తెలిపారు.పెద్దమనుషుల సమక్షంలో ఇదే విషయంపై పంచాయతీ జరిగినప్పుడు ఆస్తిలో వాటా ఇస్తామని చెప్పి,ఇప్పుడు మాట మారుస్తూ వారి పై దాడి చేస్తున్నరని తెలిపారు.పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు మిట్టపల్లి అరవింద్ కు అండగా నిలుస్తున్నారని, వారికి న్యాయం జరిగే వరకు తాము పోరాటం చేస్తామని,అండగా ఉంటామని తెలిపారు.ఇదే విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎన్.హెచ్.ఆర్.సి మండల చైర్మన్ మంద రాజేందర్,కన్వీనర్ నాగమణి, గ్రామస్తులు, పాల్గొన్నారు.



## నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హసన్ పర్తి, మే 27, మేజర్ న్యూస్ సూర్య: ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను దుకాణాలలో అందుబాటులో ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని లక్ష్మి ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసు కున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. పత్తి విత్తన ప్యాకెట్లకు ఉన్న లేబుల్స్ ను పరిశీలించారు. అదేవిధంగా పత్తి విత్తనాలకు సంబంధించి ఎన్ని రకాల నిల్వ ఉన్నాయి, ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణ దారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల సాగులో సస్యరక్షణ చర్యలకు డ్రోన్ల ద్వారా నానో యూరియాను చల్లే విధంగా రైతులను ప్రోత్సహించాలని దుకాణదారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, మండల వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నర్సంపేట, మే 27, మేజర్ న్యూస్ సూర్య: విత్తనాలను అధిక ధరలకు అమ్మితే ఫర్టిలైజర్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరించారు. మంగళవారం నర్సంపేట పట్టణంలోని పరమేశ్వర విత్తన విక్రయ దుకాణం, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, రసీదు పుస్తకాలు, ధరల పట్టిక, తూకం యంత్రం, విత్తన ప్యాకెట్లను



పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, సంబంధిత కంపెనీ పేరుతో రసీదు తప్పనిసరిగా రైతులకు అందించాలని ఆదేశించారు. కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నకిలీ విత్తనాలను అరికట్టేందుకుపోలీసు, వ్యవసాయ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంలను నియమించి నిత్యం విత్తనాల దుకాణాలపై నిఘా పెట్టి తరచుగా తనిఖీలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ ధరలకు అమ్మితే షాపు లైసెన్స్ రద్దుచేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దుకాణంలో నిల్వల వివరాలను



ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలనిసూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఏడీఏ దామోదర్, వ్యవసాయ అధికారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు



## పుష్కరాల విజయవంతంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 27 మేజర్ న్యూస్: సరస్వతి నదీ పుష్కరాలను విజయవంతంగా నిర్వహించడం లో భాగస్వా ములైన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, పాత్రికేయులకు, భక్తులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ విధుల నిర్వహణలో నిబద్ధత, సమగ్ర ప్రణాళిక, అవిశ్రాంత కృషి వల్ల లక్షలాది మంది భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి వారందరి మన్ననలు పొందారని అన్నారు. ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా మన జిల్లా పరిపాలనా సామర్థ్యాన్ని, ఐక్యతను నిరూపించుకున్నా మని తెలిపారు. పుష్కరాల సమాచారాన్ని ప్రజలకు చేరవేసిన పాత్రికేయులను అభినందించారు. లక్షలాది మంది భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారని తెలిపారు. ఇంతటి సమిష్టి బాధ్యతతో నిర్వహించిన ఈ పుష్కరాలు మన భవిష్యత్తు కార్యాచరణకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో సేవా ధృక్పదాన్ని కొనసాగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆయన సూచించారు.

# భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకం

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు, సూర్యప్రతినిధి మే 27 (మేజర్ న్యూస్): భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన లైసెనస్డ్ సర్వేయర్ల ధ్రువపత్రాల పరిశీలన, సామగ్రి పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నెల 26 నుండి జూలై 26 వరకు లైసెనస్డ్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందర్భాలలో నిర్వహించే సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి





నిర్వహించే సర్వే, ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయం లో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లది కీలక పాత్ర అని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లైసెనస్డ్ సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ.. అమ్మ.. కళ్ళలో... ఆనందం

**కష్టానికి దక్కిన ఫలితం**

**నిరుపేద కుటుంబంలో విద్యా కుసుమం**


**భూపాలపల్లి జిల్లా వాసి వెంపటి కుష్వంత్ అద్భుత ప్రతిభ**

**ఎయిమ్స్ న్యూఢిల్లీ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ పీజీ ఎంట్రెన్స్ లో 9వ ర్యాంకు**

**జనరల్ మెడిసిన్ చేయడమే లక్ష్యం కుష్వంత్**

**నాకోసం కష్టపడ్డ అమ్మకు జీవిత కాలం రుణపడి ఉంటా**









భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 27 మేజర్ న్యూస్: ఆ తల్లి పడ్డ కష్టానికి ఫలితం దక్కింది పిల్లల చదువు కోసం ఎదుర్కొన్న ఇబ్బందులతో నిత్య జీవన పోరాటంలో అలసి పోయింది. అయినా ముక్కవోని ధైర్యంతో తమ కుమారుల భవిష్యత్తు కోసం నిరంతరం కాలంతో పోరాటం చేసింది. కానీ ఆమె ఎదుర్కొన్న కష్టాలు ఆర్థిక ఇబ్బందులు, సమాజం నుండి ఎదుర్కొన్న సమస్యలు నేడు పటాపంచలయ్యాయి. తన కొడుకు తన కళ్ళముందే ఎంతో గొప్ప స్థాయిలో నిలబడడంతో ఆమె ఆనందానికి అవధులు లేవు తన కొడుకు ఎంబిబిఎస్ పూర్తి చేసి జాతీయస్థాయిలో ఎయిమ్స్ న్యూఢిల్లీ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్



మెడికల్ సైన్స్ పీజీ ఎంట్రెన్స్ లో 9వ ర్యాంకు సాధించడం ఆ తల్లి పడ్డ కష్టాలను మర్చిపోయేలా చేసింది. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన ఎంపటి అనిత తన భర్త గతంలోనే మృతి చెందగా ఇద్దరు కుమారులను కుట్టు మిషన్ నడుపుతూ పోషిస్తూ వచ్చింది. ఇద్దరు కుమారుల్లో మొదటి సంతానమైన ఎంపటి కుష్వంత్ చిన్నతనం నుండి చదువులో చురుగ్గా ఉండడంతో గమనించిన తల్లి అనిత అతని కష్టపడి 10 వరకు చదివించింది పదవ తరగతిలో కూడా 10/10 ఉత్తమ ప్రతిభ కనబరచడంతో అనంతరం ఇంటర్మీడియట్ హైదరాబాద్ శ్రీ చైతన్య లో పూర్తి చేశాడు. ఇంటర్ పూర్తయిన తర్వాత ఎంసెట్ లో తెలంగాణ రాష్ట్రంలో 1 వ ర్యాంకు, ఆంధ్రప్రదేశ్ లో 10వ ర్యాంకు సాధించాడు. 2019లో ఎంసెట్ ఫలితాలు విడుదల కావడం కుష్వంతుకు మొదటి ర్యాంకు రావడంతో అప్పటి జిల్లా కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు స్పందించి కుష్వంతు ప్రతిభను అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కేటీఆర్ కు వివరించడంతో కేటీఆర్ స్పందించి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. దీంతో కుష్వంత్ ఎంబీబీఎస్ చదువు కోసం వారు అండగా నిలిచారు. అదేవిధంగా అప్పటి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జ్యోతి దంపతులు సింగరేణి సంస్థ కూడా కుష్వంత్ కు సాయం అందించారు. అనం తరం కుష్వంత్ ఢిల్లీ ఎయిమ్స్ లో ఎంబిబిఎస్ సీటు పొందాడు ఐదున్నర ఏళ్ల తర్వాత ఎంబిబిఎస్ పట్టా పొందాడు. గత శనివారం విడు దలైన ఎయిమ్స్ న్యూఢిల్లీ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ పీజీ ఎంట్రెన్స్ లో జాతీయస్థాయిలో 9వ ర్యాంకు సాధించాడు. చిన్నతనం నుండి తండ్రి లేకున్నా తల్లి కష్టంపై పెరిగిన కుష్వంత్ ఎంతో కష్టపడి నేడు ఉన్నత స్థాయికి ఎదిగాడు. జిల్లాకు చెందిన విద్యా కుసు మానికి అభినందనలు వెలువెత్తుతున్నాయి.

## జనరల్ మెడిసిన్ చేయడమే లక్ష్యం

తన తల్లి కష్టంపై ఉన్నత చదువులు చదివిన కుష్వంతు జనరల్ మెడిసిన్ చేయడమే లక్ష్యమన్నారు. నన్ను ఈ స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దిన తన తల్లికి రుణపడి ఉంటానని అన్నారు. ఎంబిబిఎస్ చదువు కోసం సాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.








## బీసీ సంఘాల అభినందనల వెల్లువ

ఎయిమ్స్ న్యూఢిల్లీ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ పీజీ ఎంట్రెన్స్ లో జాతీయస్థాయిలో 9వ ర్యాంకు సాధించిన కుష్వంత్ కు బీసీ సంఘం నాయకులు భీమనాధుని సత్యనారాయణ చుక్కల రాజకుమార్ రాజేందర్ శ్రీనివాస్ లు ఘనంగా సన్మానించారు.





# ప్రజా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారు




**నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడు**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**ఒక్క ఏడాదిలోనే 800కోట్లు తీసుకువచ్చి**

**పనులను ప్రారంభించారు**

**పనిలేని వారు చేసే పసలేని మాటలను**

**పట్టించుకొని మా టైం వేస్ట్ చేసుకోము**

**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**




స్టేషన్ ఘనపూర్,మే 27,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.మంగళవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్, చిల్పూర్, జఫర్ గడ్ మండలాలకు సంబందించిన 68మంది లబ్ధిదారులకు 32లక్షల 82వేల 500రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ గత 20ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి విద్యా, వైద్య, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యతనిస్తూ దేవాదుల ద్వారా ప్రతీ ఎకరానికి గోదావరి జలాలు అందించేందుకు కాలువల అభివృద్ధి, 100పడకల అస్పత్రి నిర్మాణం, డిగ్రీ కాలేజీ నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా ఒక్క ఏడాది కాలంలోనే 800కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరి దక్కుతుందని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారి వెంట సర్వీస్ రోడ్ల నిర్మాణం, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణం, అప్రోచ్ రోడ్ల ఏర్పాటు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ని అలాగే సంబంధిత శాఖ అధికారులకు అనేక సార్లు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో అవసరమైన చోట అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ కమ్యూనిటీ హల్లు, సెంట్రల్ లైటింగ్, రోడ్ల నిర్మాణానికి తన ఎంపీ నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. ఎవరెన్ని రకాలుగా మాట్లాడిన ఎవరు ఎం చేస్తున్నారనేది ప్రజలకు తెలుసని, మాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు.సీఎంఆర్ ఎఫ్ నిరుపేదలకు ఒక సంజీవిని లాంటిదని పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మెన్ దూదిపాల నరేందర్ రెడ్డి,మార్కెట్ వైస్ ఛైర్మన్ నూకల ఐలయ్య,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,గడ్డమీడి సురేష్,లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్ కనకం రమేష్, మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు,పురుమాని రజాక్ యాదవ్,ఫాతికుమార్, జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న,ఎడ్ల వెంకటస్వామి,పోలేపెల్లి రంజిత్ రెడ్డి, సింగపురం వెంకటయ్య,కొలిపాక సతీష్,తోట సత్యం,గట్టు రమేష్,యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాపోలు శివచరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏవో వినయ్ కుమార్ కు వినతి పత్రం ఇస్తున్న

# బిఆర్ఎస్ నాయకులు

**రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలి**

**బిఆర్ఎస్ మండల పార్టీ**

**మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్**



నర్సింహులపేట,మే27 సూర్య మేజర్ న్యూస్.రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మైదం దేవేందర్,మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని అన్నారు.నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తే బిఆర్ఎస్ పార్టీ రైతుల వెన్నంటే ఉండి అండగా నిలిచి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు మదార్,కొమ్ములవంచ రైతులు యాదగిరి,కోనేటి లక్ష్మయ్య తదితరులు ఉన్నారు

# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి**

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.**



ములుగు, సూర్యప్రతినిధి మే 27 (మేజర్ న్యూస్): మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుప దార్థాల బారిన పడకుండా చూడాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ములుగు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ నిర్ధారణ కిట్లను తెప్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్ బి డి ఎస్ బి కిషోర్, మాదకద్రవ్య ఎస్ ఐ సురేష్, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, సూపరింటెండెంట్ ఏహెచ్చి హాస్పిటల్, బిసి డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్, జిల్లా మైనారిటీ వాల్ఫేర్ ఆఫీసర్, జిల్లా నిషేధం, ఎక్సైజ్ ఆఫీసర్, ప్రిన్సిపాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ కమిటీ యూత్ అధ్యక్షుల ఎన్నిక



రేగొండ/కొత్తపల్లిగోరి,మే 27, మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి పలు గ్రామాల్లో గ్రామ కమిటీ యూత్ అధ్యక్షులను మంగళవారం ఎన్నుకున్నట్లు యువజన కాంగ్రెస్ ఉమ్మడి మండల అద్యక్షుడు కోయిల క్రాంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రేగొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి మనవంతు కృషి చేయాలని, వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటడమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ పని చేయాలని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భట్టు కరుణాకర్ ఆదేశాల మేరకు పలు గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. కనిపర్తి గ్రామ కమిటీ యూత్ అధ్యక్షుడిగా చిలపాకా కరుణాకర్, పోనగల్లు గ్రామ కమిటీ యూత్ అధ్యక్షుడుగా మద్దే సురేష్, కోటంచ గ్రామ కమిటీ యూత్ అధ్యక్షుడుగా మల్లబోయిన రమేష్ లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలు గ్రామాల యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## తెలుగు ఫోరం భూపాలపల్లి జిల్లా శాఖ కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడిగా సూదమల్ల మురళి

### కళాకారుడికి దక్కిన అరుదైన గౌరవం



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 27 మేజర్ న్యూస్:తెలుగు ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సూద మల్ల మురళి (జడ్.పి.హెచ్.ఎస్ కొంపల్లి) నల్లగొండ సురేష్ (జడ్.పి.హెచ్.ఎస్ కాటారం) ఎన్నికయ్యారని పూర్తి స్థాయి జిల్లా కార్యవర్గాన్ని భూపాలపల్లి ఉన్నత పాఠశాలలో జిల్లాలో పనిచేస్తున్న తెలుగు భాషా బోధకులు అందరూ కలిసి ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు పూర్ణచందర్ దిల్షాన్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సుదమల్ల మురళి మాట్లాడుతూ రంగస్థల నటుడిగా కళాకారుడిగా రిసోర్స్ పర్సన్ గా చేసిన సేవలకు గుర్తింపుగా ఇది ఒక అరుదైన అవకాశం గా స్వీకరిస్తున్నానని తెలుగు భాషా అమ్మ భాషా అని పలుకులలో తెలుగు భాష కమ్మనైన తీయనైన తేనెలోలుకు మన భాష తెలుగు మనందరికీ వెలుగు అని మాట్లాడడం జరిగింది నూతన కార్యవర్గం ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ సురేష్ గౌరవ అధ్యక్షులుగా సిహెచ్ శర్మ ఉపాధ్యక్షుడిగా శరత్ సహాయ కార్యదర్శిగా రామ్ సింగ్ మహిళా కార్యదర్శిగా తిరునగరి పద్మ కోశాధికారిగా సాంబయ్య సమన్వయకర్తగా రఘు గౌరవ సలహాదారుడిగా జి లక్ష్మయ్య జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలుగు ఫోరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.



# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలి

### ఇందిరమ్మ ఇళ్ల పరిశీలనను వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ అర్బన్, మే 27, మేజర్ న్యూస్ సూర్య: ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన ను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు.



మంగళవారం, జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ఎల్ఆర్ఎస్, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాలు, పురపాలిక వారీగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ వివరాలపై క్షుణ్ణంగా చర్చించి, దిశా నిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు ఎక్కువ మొత్తంలో దరఖాస్తుల క్రమబద్ధీకరణ చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు. ఈ పరిశీలనను మరింత వేగవంతం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ మార్గ దర్శకాలను పాటిస్తూ, పొరపాట్లు జరగకుండా పక్కాగా వివరాలు నమోదు చేస్తూ గడువులోగా సర్వే పూర్తి చేయాలని సూచించారు.అదే విధంగా ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, గ్రామంలో ఎక్కడా నీరు నిలువ లేకుండా చూసుకోవాలని తెలిపారు. తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎక్కడా కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. పైప్ లైన్ లలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే సరిచేయించాలని సూచించారు. ప్రతి రోజూ గ్రామాల్లో



సేకరించే చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి, సెగ్రిగేషన్ చేయించాలని తెలిపారు. కంపోస్టు ఎరువు తయారు చేసి విక్రయించాలని వివరించారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు గాను ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, అటువంటి ప్లాస్టిక్ వస్తువులను ప్రజల వద్ద నుంచి ప్రత్యేకంగా సేకరించి, ప్లాస్టిక్ వాడకం పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో డీపీఓ స్వరూప, ఎంపిడిఓ సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది

ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలి

ధాన్యం కొనుగోలు వివరాలు మీడియాకు అందించాలి

అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా

జూన్ 3 నుండి 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి

వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 27 మేజర్ న్యూస్:పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుందని ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొను గోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గత యాసంగి కాలంలో మొత్తం 35,570 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, కాగా ఈ సంవత్సరం యాసంగి కాలంలో ఇప్పటి వరకు ఇప్పటికే 62,209 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు రూ. 37 కోట్ల 26 లక్షల చెల్లింపులు విజయవంతంగా పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం ద్వారా వారికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అధికారులు, మండల స్థాయి బృందాలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఎస్ఓ శ్రీనాథ్, డి ఆర్ డి ఓ నరేష్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, హార్టికల్చర్ అధికారి సునీల్, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, వ్యవసాయ శాఖ ఏడీఏ తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, మే 27, మేజర్ న్యూస్ సూర్య: భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర చాలా కీలకమైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం వరంగల్ దేశాయిపేట లోని సి కె ఎం కళాశాలలో లైసెన్స్ సర్వేయర్లకు సర్వే సెటిల్మెంట్, భూ రికార్డుల శాఖ ద్వారా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలు పరిష్కారం కోసం ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతి రోజు భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. ఈ చట్టం అమలులో భాగంగా గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్రంలో 6 వేల మంది లైసెనస్డ్ సర్వేయర్లను నియమించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నోటిఫికేషన్ జారీ చేసి, వారిని ఎంపిక చేసినట్లు చెప్పారు. జిల్లాలో 315 మంది లైసెనస్డ్ సర్వేయర్లకు సోమవారం నుంచి 50 రోజుల పాటు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారికి అనుభజ్ఞులైన రిటైర్డ్ సర్వేయర్లు థియరీతో పాటు ప్రాక్టికల్గా శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ అనంతరం పరీక్ష ఉంటుందని, అందులో ఉత్తీర్ణులైన వారినే సర్వేయర్లుగా నియమిస్తామన్నారు. ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించిన సర్వే ఎఫ్ లైన్ వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రత్యేకించి రెవెన్యూకు చెందిన గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారం కోసం నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏమైనా సందేహా లుంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. లైసెనస్డ్ సర్వేయర్లు చేసిన భూ సర్వేను ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలన చేసి, మ్యాప్ రూపొందిస్తారని కలెక్టర్ అన్నారు. భూ భారతి చట్టం అమలు కోసం ఎంపిక చేసిన లైసెనస్డ్ సర్వేయర్లు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అభ్యర్థులకు శిక్షణ మెటీరియల్ కిట్లు అందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా ల్యాండ్ సర్వే అధికారి దేవరాజు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ నాగభూషణం, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, పర్యవేక్షకులు అబూతల్హా, డిప్యూటీ సర్వేయర్ ప్రభాకర్ కళాశాల ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# శిక్షణలో సర్వే అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హసన్ పర్తి, మే 27, మేజర్ న్యూస్ సూర్య: లైసెన్స్ సర్వేయర్ శిక్షణా కార్యక్రమంలో సర్వేకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని సాంకేతిక శిక్షణాభివృద్ధి కేంద్రం (టిటిడిసి)లో జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికారడ్స్ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. శిక్షణ కార్యక్రమంలో సర్వే నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై నిర్వహిస్తున్న బోధనా తరగతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బోధనా అంశాలను కలెక్టర్ విన్నారు. శిక్షణార్థులతో కలెక్టర్ సంభాషించారు. శిక్షణ కార్యక్రమం గురించి శిక్షణార్థులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. శిక్షణకు సంబంధించిన మెటీరియల్ ను కలెక్టర్ చేతుల మీదుగా అభ్యర్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ లైసెన్స్ సర్వేయర్లకు 50 రోజులపాటు నిర్వహించే శిక్షణ కాలంలో సర్వేకు సంబంధించిన అన్ని అంశాలపై పట్టు సాధించే విధంగా శిక్షణా కార్యక్రమాన్ని





రూపొందించినట్లు తెలిపారు. సర్వేకు సంబంధించిన అంశాలపై శిక్షణార్థులకు 50 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమం అనంతరం అభ్యర్థులకు పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఎలాంటి భూవివాదాలు పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చిందని అన్నారు. భూ వివాదాలు లేకుండా ఉండాలంటే ఫీల్ సర్వే చేయడం ద్వారా సాధ్యమవుతుందన్నారు. శిక్షణ అనంతరం పరీక్షను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి భూభారతి సర్వే చేసేందుకు అవకాశం లభిస్తుందన్నారు. భూ వివాదాల పరిష్కారానికి సర్వే రిపోర్ట్ ఎంతో ప్రాముఖ్యత ఉంటుందన్నారు. శిక్షణార్థుల హాజరు అన్ని రోజులపాటు అటెండెన్స్ పక్కాగా తీసుకోవాలని తెలిపారు. శిక్షణ అనంతరం క్షేత్రస్థాయిలో బాగా పనిచేయాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే వాటిని గురించి నివృత్తి చేసుకోవాలన్నారు. సర్వే సంబంధించిన అన్ని విషయాలను తెలుసుకునే విధంగా తరగతులను మిస్ చేసుకోవద్దని తెలిపారు. శిక్షణ తరగతులను సరిగ్గా వింటేనే ప్రాక్టికల్ గా చేసేందుకు ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో ల్యాండ్ సర్వే రికారడ్స్ ఏడి శ్రీనివాసులు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు



## సైబర్ నేరలపై అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ఐ రాజేష్ రెడ్డి

చెన్నారావుపేట, మే 27 , మేజర్ న్యూస్ సూర్య : గ్రామాల్లో ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చెన్నారావుపేట మండల సమైక్య భవనంలో మహిళా సంఘ సభ్యులకు సైబర్ నేరాలు, పిల్లలపై వాటి ప్రభావం, అనే అంశంపై చరవాణి లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ విపరీతంగా పెరిగిందని, పిల్లలపై వీటి ప్రభావం ఎక్కువ ఉందని చెప్పారు. 2019 సంవత్సరం నుంచి పోల్చుకుంటే ప్రస్తుతం క్రైమ్ రేటు 60 శాతానికి పైగా పెరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తతో ఉండాలని, కొత్త వ్యక్తులు ఎవరు ఫోన్ చేసిన వారికి వ్యక్తిగత విషయాలు చెప్పరాదని తెలిపారు. అదేవిధంగా పిల్లలకు రాత్రిపూట ఎక్కువ సమయం పెద్ద ఫోన్లో ఇవ్వరాదని సూచించారు. ప్రతి ఒక్కరు హెల్ప్ లైన్ 100 వినియోగించుకోవాలని, అదేవిధంగా ఏదైనా సైబర్ క్రైమ్ గోల్డెన్ అవర్ లో నే 19 30 కు ఫోన్ చేయాలని తెలిపారు.

## విత్తన,ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఏవో వినయ్ కుమార్, ట్రైనింగ్ ఎస్ఐ ఖాదర్ పాషా

### విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి



నర్సింహుల పేట మే 27 సూర్యా మేజర్ న్యూస్: విత్తన, ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఏవో వినయ్ కుమార్, ట్రైనింగ్ ఎస్సై ఖాదర్ పాషా. మంగళవారం మండలంలోని పలు ఎరువుల, విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తనాల కొనుగోలులో రైతులు మరియు దుకాణదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు.విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత రసీదును , విత్తన సంచిని పంట కలం పూర్తయ్యే వరకు రైతులు భద్రపరచుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు గమనిస్తే వెంటనే వ్యవసాయ అధికారుల గాని పోలీసు వారు గాని సమాచార ఇవ్వాలని వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయరాదని తెలిపారు. (బిజీ త్రీ )కాటన్ కి భారత ప్రభుత్వం నుండి అనుమతి లేదని ఎవరైనా గ్రామాలలో అమ్మినట్లయితే సంబంధిత వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జిఈఏసి అనుమతి లేని హెచ్ టి పత్తి పెద్ద ఎత్తున వాడటం వలన వాతావరణ కాలుష్యం పెరిగి జీవవైవిద్యం ఏర్పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్క డీలరు విత్తన నియంత్రణ చట్టం, 1983 ప్రకారం బిల్ బుక్, స్టాక్ రిజిస్టర్ ఏర్పరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత డీలర్స్ పాల్గొన్నారు.



# ఖబడ్దార్ రాజయ్య నిను తరిమికొట్టడం ఖాయం




### కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కనకం రమేష్

స్టేషన్ ఘనపూర్,మే 27,మేజర్ న్యూస్(సూర్య): ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అవాకులు చెవాకులు పేలితేబీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రాజయ్యను తరిమి కొట్టడం ఖాయమనికాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కనకం రమేష్ హెచ్చరించారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కనకం రమేష్ మాట్లాడరు.సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే,సీఎం రేవంత్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వంలో నియోజకవర్గంలో మాదిగ సామాజిక వర్గం బలంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాదిగల గురించి మాట్లాడం సిగ్గుచేటన్నారు.ఆనాడు నియోజకవర్గంలోని మాదిగలంత ఏకమై రాజయ్యను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆయన మాదిగలకు చేసిన మేలు ఏమీలేదనిఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి రెండు కోట్లు తీసుకుని కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళడాని రాజయ్య అనడం హాస్యాస్పదమన్నారు. దళితుడై ఉండి దళితబందు పథకంలో దళితుల వద్ద రెండు,మూడు లక్షల కమిషన్ వసూలు చేసిన ఘనత రాజయ్యదని ఆరోపించారు.కోట్లకు పడగెత్తిన నీ నీచ చరిత్ర అందరికి తెలుసునని ఈ విషయంపై చర్చిండానికి స్థానిక గాంధీ చౌరస్తాలో కూర్చుందామని సవాల్ విసిరారు. ఆనాటి యూత్ ఎక్కడికిపోయిం దని ప్రస్తుతం నువ్వు ఏర్పాటు చేసుకున్న యూత్ మాత్రమే ఉందని మండిపడ్డారు.నీవు రాజకీయ పబ్బం గడుపుకోడానికి మాదిగల ఊసు ఎత్తుతున్నావని దళిత బంధు విషయంలో నీవల్ల ఎంతోమంది దళితులు అప్పుల పాలై అరిగోస పడుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరిని నీ కులమేది అని పదే పదే అడుగుతున్న రాజయ్య నీవు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆయన కులం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. దళితుల మధ్య చిచ్చు పెట్టడానికి నీవు చేస్తున్న కుయుక్తులు నియోజకవర్గ మాదిగలందరికి అర్ధంమయ్యాయని ఇక నీ ఆటలు సాగవని అన్నారు. ఖబడ్దార్ రాజయ్య నియోజకవర్గ ప్రజలు నిన్ను తరిమి కొట్టడం ఖాయమన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి,మాజీ జడ్పిటిసి భూక్య స్వామి నాయక్, మాజీ ఎంపీటీసీ ఫాతి కుమార్, పుట్ట నవీన్ మాదిగ,గాలి కోమురయ్య,, చింత సామెల్, చింత జాకోబ్,జీడీ ప్రసాద్, తాటికొండ హోటల్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

### పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

### సెంటర్ ఇంచార్జీ, సిఇఓ

### సమన్వయ లోపం వల్లే రైతుల ఆందోళన

### ప్రతి గింజను తూకం వేసి కొనుగోలు చేస్తాం

మల్హర్, మే 27 మేజర్ న్యూస్ సూర్య : రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని తాడిచర్ల ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచర్ల లోని పిఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో కొనుగోలు జాప్యం పై సోమవారం రైతులు రోడ్డెక్కి వంట వార్పు చేసి ధర్నా చేశారని కానీ వాస్తవానికి కొనుగోలు కేంద్రాలు మొదలై 25 రోజులు గడుస్తుందని నేటి వరకు వెల్మలపల్లి కేంద్రం నుండి 55 లారీల ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించడం జరిగిందని అన్నారు. ఐతే భూపాలపల్లి జిల్లా లోని మిల్లులలో వారికి కేటాయించిన వరకు తీసుకున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సుమారు పది లారీల ధాన్యం గురించి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ద్వారా పెద్దపల్లి మిల్లులకు అలాట్ మెంట్ ఇవ్వమని అడిగే ప్రయత్నంలో సోమవారం కాంటాలు ఆపినందుకు రైతుల ముసుగులో ఉన్న రాజకీయ స్వార్థ పరులు వారి వెనుక ఒక పత్రిక విలేకరి ఉన్నారని మండలంలో మీడియా మిత్రులు రాసిన వార్తకు అతను రాసిన వార్త చదివిన ప్రతి ఒక్కరికీ అతని కపట నాటకం అర్థం చేసుకోవచ్చని అన్నారు. వెల్మలపల్లి కొనుగోలు కేంద్రం ప్రారంభం నుండి సోమవారం వరకు చైర్మన్ ఇప్ప




మొండయ్య, వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, సిఇఓ సంతోష్, ఇంచార్జ్ రాజు ఆధ్వర్యంలో ఎలాంటి తరుగు పేరిట ధాన్యం కటింగ్ చేయకుండా మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని తూకం వేసి కొనుగోలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఇక ముందు కూడా ఇదే విధంగా కొనుగోళ్లు చేస్తామని తెలిపారు. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రమేయం అవసరం లేదని సిఇఓ, సెంటర్ ఇంచార్జీ సమన్వయ లోపం వల్లే సోమవారం రైతులు భయాందోళనకు గురయ్యారని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతు ఖాతాలో సొమ్ము జమ అయ్యేవరకు నిరంతరం రైతులకు సేవలు అందించేందుకు కృషి చేస్తామని చైర్మన్ ఇప్ప మొండయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

## మండల వ్యవసాయాధికారి చంద్రన్ కుమార్



స్టేషన్ ఘనపూర్,మే27,మేజర్ న్యూస్(సూర్య): వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి చంద్రన్ కుమార్ తెలిపారు.మంగళవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో రైతులతో చంద్రన్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ఆరు క్లస్టర్లలో 15,443 మంది ఉన్నారని తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతుల సంక్షేమం, పంటల సాగుకు పెట్టుబడి సాయం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు రైతులకు అందాలంటే రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు తప్పనిసరి అని అన్నారు. తద్వారా సొంత భూమి కలిగిన ప్రతి రైతుకు 11 అంకెల ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఇస్తున్నట్లు తెలిపారు.ఫార్మర్ ఐడీ అనేది రైతులకు అందించే డిజిటల్ గుర్తింపు కార్డు అని ఇది ఆధార్ కార్డుతో లింకై ఉంటుందన్నారు. ఈ 11 అంకెల ఐడీలో రైతు పేరు, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, పట్టాదారు పాస్బుక్ వివరాలు, భూమి రకం(ఎర్ర నేల, నల్ల రేగడి నేల, తరి, మెట్ట), సర్వే నెంబర్లు, సాగు చేసిన పంటలు తదితర సమాచారం నమోదు చేస్తారని పేర్కొన్నారు. ఈ ఐడీ ద్వారా రైతు సాగు వివరాల చిట్టా అంతా ఒకే క్లిక్తో తెలుసుకోవచ్చున్నన్నారు. కేంద్రం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి, సాయిల్ హెల్త్ కార్డు, ఫసల్ బీమా యోజన వంటి పథకాలకు ఇది తప్పనిసరి కానుందన్నారు.ఈ ఐడి కార్డు రైతులకు త్వరలో అంద జేయనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి , మాజీ ఉప సర్పంచ్ మారపాక రాములు,వ్యవసాయ విస్తరణాధికారి గ్రావణి, సీసీ యాదగిరి, మహిళలు భేతి మంజుల, ఉమ్మగోని సుమతి, అనంతపురం వసంత, ముక్కమల్ల స్వప్న, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల పనితీరు భేష్

## స్టేట్ మానిటరింగ్ టీం శ్రీమతి జోష్



చెన్నారావుపేట , మే 27 , మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని మహిళా సంఘాలు పనితీరు భేష్ గా ఉందని స్టేట్ మనిటరింగ్ టీం నుండి వచ్చిన శ్రీమతి జోష్, జిల్లా ప్రాజెక్టు యూనిట్ ఏపీఎం అశోక్ బృందం ప్రశంసించింది, ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని ఎల్లాయిగూడెం, జల్లి, ఖాదర్ పేట లోని స్నేహ మహిళ సమైక్య సంఘం పనితీరును బృందం పరిశీలించింది,గ్రామాల్లో పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యం లో మహిళలు పొదుపు ఎలా చేస్తున్నారు. ద్వారా గ్రూపుల పనితీరును ఐకెపి అధికారుల సహాయంతో ప్రత్యక్షంగా పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న ప్రోత్సాహాన్ని మండల సమైక్య మహిళలు వారికి వివరించారు. గ్రూపులో పొదుపు చేసుకోవడం, రుణాలు తీసుకోవడం, సమావేశాలు నిర్వహించి వాటిలో తీసుకునే నిర్ణయాలను వివరించారు. కొన్ని గ్రూపులురూ . 20 లక్షల రుణాలు తీసుకుంటున్నాయని తెలిపారు. బాగా పనిచేస్తున్న మహిళా సంఘాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులు, పెట్టుకున్న వ్యాపార సంస్థల వివరాలు, మండల సమైక్య పనితీరును వారి రికార్డు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్టేట్ మానిటరింగ్ టీం, మహిళా సంఘాల సంఘటితశక్తిని కొనియాడారు. ఆర్థికంగా వారు కలిసికట్టుగా ముందడుగు వేస్తున్న విధానాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల సీసీలు కట్టయ్య, మాణిక్యం, శ్రీలత, మంజుల, సుజాత, వివిధ గ్రామాల వివో ఏలు స్నేహ సంఘాల లీడర్లు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రోహిణి కార్తె ప్రారంభం.. రోళ్లు పగిలే ఎండల్లేవు

## ఈ సారి వర్షాకాలాన్ని తలపిస్తున్న వేసవి

మల్హర్, మే 27 మేజర్ న్యూస్ సూర్య: క్రమం తప్పకుండా కురుస్తున్న వర్షాలకు ఒక్క సారిగా వాతావరణ పరిస్థితులే మారిపోయాయి. ఈనెల 25 నుండి రోహిణి కార్తె ప్రారంభమైంది. సాధారణంగా రోహిణి కార్తెలో రోళ్లు (బండలు) పగిలేలా ఎండలు ఉంటాయనే నానుడి ఉంది. కానీ నైరుతి రుతుపవనాలు కేరళను తాకడంతో ఇప్పుడు ఆ పరిస్థితి లేనట్లే కనిపిస్తోంది. మరోవైపు కాలం ముందే వచ్చేసిందని, ఆ తర్వాత వర్షాలు ముఖం చాటేస్తాయేమోనని కొందరు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా ఈ వర్షాలు రైతులను నట్టేట ముంచాయనే చెప్పవచ్చు. కానీ వేసవి మండే ఎండలు ఒక్క సారిగా తగ్గుముఖం పట్టడం వల్ల చిన్న పిల్లలు, వృద్ధులు, వివిధ వ్యాధుల బారిన పడిన రోగులు మాత్రం ఊపిరి పీల్చుకుంటున్నారు.

# ధనం కన్నా కులం గొప్పదన్న ఎంపి వాఖ్యాలు సరికాదు

## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వాఖ్యాలు ఖండించిన ఎస్సి సెల్ జిల్లా చైర్మన్ దండు రమేష్



మల్హర్, మే 27 మేజర్ న్యూస్ సూర్య :సరస్వతి పుష్కరాల్లో పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ ధనం కన్నా కులం గొప్పది అందుకే నాపై వివక్ష చూపారని చేసిన వాఖ్యలు సరికాదని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్ ఖండించారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచర్ల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల వివక్ష చూపుతున్నదేవరని దాన్ని అడ్వాంటేజ్ గా తీసుకుంటున్నది ఎవరని ప్రశ్నించారు. కార్మిక నాయకునిగా ఎదిగిన వెంకటస్వామిని అన్ని సామాజిక వర్గాల వారు ఆదరించిన చరిత్ర మరవకూడదని అన్నారు. దివంగత స్వర్గీయ కాకా వెంకటస్వామి ని కాకా అని కేవలం ఆ సామాజిక వర్గం వారే పిలుచుకోలేదని ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త కాకా సబ్ అంటు పిలిచారని గుర్తు చేశారు. లోక్ సభ ఎన్నికలప్పుడు వంశీకృష్ణను గెలిపించటానికి ఊరు వాడ తిరిగినప్పుడు కుల వివక్ష కనిపించలేదా అని అన్నారు. దళిత నేతగా ఎదిగిన వెంకటస్వామి కుటుంబానికి ఇచ్చే విలువ ఏనాటికి తగ్గదు తగ్గలేదు, కానీ కలుపుకపోయే మనస్తత్వంతో సమానత్వం తో నడుచుకోవలిసిన బాధ్యత కాకా వారసులపై ఉన్నదని ఈ విషయాన్ని వారు గమనించుకోవాలి దండు రమేష్ అన్నారు.

# ఉద్యమకారుల మండల ఇన్చార్జిగా మల్లాడి వీరారెడ్డి



చెన్నారావుపేట, మే 27 , మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన మల్లాడి వీర రెడ్డి నీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ఇన్చార్జిగా నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు నందగిరి రజనీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి కావడగాని రాజీవ్ ఆధ్వర్యం లో మంగళవారం ప్రకటించి ఉత్తర్వులు జారీ చేశారు. సందర్భంగా వీర రెడ్డి మాట్లాడుతూ . తన నియమకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల ఉద్యమకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హలో మాదిగ... చలో వరంగల్ కార్యక్రమానికి తరలి రావాలి

## మంతెన చిరంజీవి మాదిగ



కాటారం, మే 27, మేజర్ సూర్య న్యూస్: భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డు ను భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకని ఈనెల 31వ తేదీనా వరంగల్ నగరానికి వస్తున్న శ్రీ మంద కృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలికేందుకు కాటారం మండలంలోని ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు, మాదిగ సోదరులంతా తరలి రావాలని మంతెన చిరంజీవి మాదిగ కోరారు.మంగళవారం కాటారం మండలకేంద్రంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ మాదిగ జాతి ఔన్నత్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం మంద కృష్ణ కి పద్మశ్రీ అవార్డు ను ప్రకటించడం మాదిగ జాతిని తలెత్తుకునేలా చేసిందన్నారు. అదే విధంగా మంద కృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు రావడం యావత్తు మాదిగ జాతికే గౌరవంగా భావిస్తూ ప్రతి గడప నుండీ మాదిగా బిడ్డ తరలిరావాలని చిరంజీవి మాదిగ కోరారు.కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీధర్,నాయకులు మంతెన కరుణాకర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం

**ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలి**

**అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా**

**నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి**

**వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్ధం చేయాలి**

**అకాల వర్షాలతో పంట నష్టపోయిన**

**రైతుల పంట వివరాలు సమర్పించాలి: సీఎం రేవంత్ రెడ్డి**



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 27, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చెయ్యడాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసి పోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ అసత్య ఆరోపణలు బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికొట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు.జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు.వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు.రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు. భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు.వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు.ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. సమావేశంలో జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై వి గణేష్, మేన శ్రీను, డిఎం సివిల్ మహేందర్, డిసిఎస్ఓ కొమురయ్య , హనుమకొండ, పరకాల ఆర్డిఓలు రాథోడ్ రమేష్ కె. నారాయణ, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ వ్యాప్తంగా మాజీ సర్పంచుల అరెస్ట్

**మండల సర్పంచులను అరెస్ట్ చూపుతున్న పోలీసులు**

**సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి పిలుపునిచ్చిన తెలంగాణ మాజీ సర్పంచులు**

**గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్**

నర్సింహుల పేట మే 27 సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ వ్యాప్తంగా మాజీ సర్పంచ్ల అరెస్ట్, మండల సర్పంచులను అరెస్ట్ చేసిన పోలీసులు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడికి పిలుపునిచ్చిన తెలంగాణ మాజీ సర్పంచులు, గ్రామపంచాయతీ పెండింగ్ బిందువులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్లను అరెస్ట్ చేశారు. ఇటీవల కొంతమంది కాంట్రాక్టర్లకు మాత్రమే వర్తించేలా రూ. 153 కోట్ల నిధులు విడుదల చేసి మొత్తం అందరు సర్పంచులకు నిధులు విడుదల చేశామని ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని



మండిపడ్డారు. తమకు రావాల్సిన నిధులు విడుదల చేసిన తర్వాతే సర్పంచ్ ఎన్నికల ప్రకటన చేయాలని తెలంగాణ తాజా మాజీ సర్పంచుల డిమాండ్. ఈ కార్యక్రమంలో ఇది గ్రామాల సర్పంచ్లు పాల్గొన్నారు.



## స్వగ్రామానికి విచ్చేసిన ఆర్మీ జవాన్లకు ఘన స్వాగతం

వర్ధన్నపేట మే 27: మేజర్ న్యూస్ సూర్య : ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని స్వగ్రామానికి విచ్చేసిన ఆర్మీ జవాన్లకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ కేఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్ను చందర్ లు ఘనంగా స్వాగతం పలికారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్లు జెల్ల శ్రీనివాస్, సట్ల హరీశ్ లు ఆర్మీలో విధులు నిర్వహిస్తు కేంద్ర ప్రభుత్వం భారత్ పాక్ యుద్ధం సందర్భంగా చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'లో పాల్గొని మంగళవారం స్వగ్రామమైన ఇల్లందకు చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పత్రి భాను ప్రకాష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, ఎస్ను చందర్ జవాన్లను శాలువాలతో సత్కరించారు.ఆర్మీ జవాన్లను గ్రామస్తులుతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం యుద్ధంలో పాల్గొనడం ఎంతో గర్వకారంగా ఉందని అన్నారు.2

## ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబానికి అండగా ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్



రేగొండ,మే 27, మేజర్ న్యూస్ (సూర్య) : ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబానికి అండగా ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ నిలిచినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకటంలోని వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన మల్యాల రామకృష్ణ ఇల్లు మూడు రోజుల క్రితం కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు, ఇంటిలోని సామాను పూర్తిగా దగ్ధం అయింది. కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి కుటుంబానికి మనోధైర్యం కల్పించి వారికీ నిత్యవసర సరుకులు, 25 కిలోల రైస్ బ్యాగ్ అలాగే బట్టలను వారి కుటుంబానికి అందజేశారు. అలాగే వారు ఇల్లు కట్టుకోవడానికి, వారి పిల్లలను చదివిపించడానికి కూడా ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని వారికి భరోసా కల్పించారు.

## వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికేచిల్లర రాజకీయాలు

**కెటీఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి**




గణపురం, రూరల్ మే 27 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికేచిల్లర రాజకీయాలు చేస్తున్నారని సిరిసిల్ల క్యాంపు కార్యాలయం పై దాడిని ఖండిస్తున్నామని కెటీఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సిరిసిల్లలో కేటీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడానికి యత్నించగా, దానిని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్ , బి ఆర్ ఎస్ నాయకులు స్వామి ఇతర నాయకులు ధైర్యంగా అడ్డుకున్నారని వారి పై దాడి చేసిన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ,సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు మైనాల నరేష్,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ ,భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు పిన్నింటి మణిదీప్ రావు లు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలి



**పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది**

**ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలి**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా**

**జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి**

**నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలీ**

**వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్ధం చేయాలి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**



వరంగల్, మే 27, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈసీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసి పోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికోట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు. వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని మండలలలో నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు.తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,₹ ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూమే 26 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హామాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ హౌసింగ్ శాఖ మమంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో కొంత శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు. భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు.ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. సమావేశంలో వరంగల్ కలెక్టరేట్ నుండి హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటుపై అవగాహన కల్పించాలి

**వరదలు, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా వివరించాలి**

నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.శబరిష్

ములుగు, సూర్యప్రతినిధి మే 27 (మేజర్ న్యూస్): సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ శబరిష్ పోలీస్ అధికారులకు సూచించారు. ములుగు జిల్లా కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కేసులోనూ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఫైల్ అప్డేట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రానున్నది వర్షాకాలమైనందున వరదలు వచ్చే ప్రదేశాలను గుర్తించి ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గోదావరి పరివాహక తీర ప్రాంత గ్రామాలలో అప్రమత్తంగా ఉంటూ, ఎల్లవేళలా పరిస్థితులను పర్యవేక్షిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వల్ల పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేశారు. యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమం లో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్, సిఐ వెంకటాపురం కుమార్, సిఐ పస్రా రవీందర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటాపూర్ సతీష్, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూరునాగారం తాజుద్దీన్, ఎస్ఐ మంగపేట టీవీఆర్ సూరి, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, ఎస్ఐ వాజేడు రాజ్ కుమార్, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, డిసిఆర్బి ఎస్సై జగదీష్, ఐటీ కోర్ టీం, డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.



# పేదలకు వరం సి ఎం ఆర్ ఎఫ్.

## -కాంగ్రెస్ పార్టీ కురవి మండలఅధ్యక్షులు అంబటి వీరభద్రం.



కురవి 27,మేజర్ న్యూస్ (సూర్య):పేదలకు వరం సి ఎం ఆర్ ఎఫ్. అనికాంగ్రెస్ పార్టీ కురవి మండలఅధ్యక్షులు అంబటి వీరభద్రం అన్నారు. మంగళవారం గుండ్రాతిమడుగు గ్రామం లో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్ ఆదేశాల మేరకు సుమారు అయిదు లక్షల రూపాయల విలువైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను మండల నాయకులు గార్లపాటి భరద్వాజ్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు రజనీకాంత్ , గ్రామ యువ నాయకులు జంగిలి సాయి పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ






పాలకుర్తి మే 27 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ అన్న ప్రసాదం దాతలుగా మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు,చెన్నూరి వెంకటేశ్వర్లు,మంతెన విద్యాసాగర్, పూస్కూరి రాము, ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని,అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది.అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని,అదేవిదంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సానుకూలతను తీసుకువస్తాయి.అన్నదానం ద్వారా, ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని వారన్నారు ప్రతి నెల అమావాస్య రోజు పాలకుర్తి మండల కేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,చెన్నూరి దిలీప్,ఆవిరినేని పోతన రావు,అల్లాడి వాసవి,ఉప్పల సాయి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మరో పోరాటానికి కమ్యూనిస్టులుసన్నద్ధం కావాలి




## - సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్



మరిపెడ,మే 27,మేజర్ న్యూస్(సూర్య):స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న నేటికీ కార్మిక, కర్షక,విద్యార్థి యువజన సమస్యల తోపాటు ఆర్థిక, సామాజిక,రాజకీయ సమస్యలు పరిష్కారం కాలేదని వాటి పరిష్కారానికి మరో పోరాటానికి కమ్యూనిస్టులు సన్నద్ధం కావాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ పిలుపునిచ్చారు.మరిపెడ పట్టణ కేంద్రంలో జరుగుతున్న రాజకీయ శిక్షణ తరగతులాల్లో భాగంగా మంగళవారం జాతీయ ఉద్యమ చరిత్ర"తెలంగాణ సాయుధ పోరాటం"అంశంపై మూడో రోజు క్లాసును బోధించడానికి టీ సాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా అలవాల వీరయ్య వ్యవహరించగా, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తో కలిసి సాగర్ మాట్లాడుతూ మనకంటే వెనకాల స్వాతంత్రం వచ్చిన చైనా ఇవాళ ప్రపంచ దేశాలకు సవాలు చేస్తు అభివృద్ధిలో దూసుకుపోతుంటే మనం అమెరికాను చూసి భయపడుతున్నామన్నారు. ఈ దేశంలో కులం మతం ప్రాంతం మధ్య తేడాలను చూపుతో దేశ సంపద పెట్టుబడిదారులకు ధరదాస్తం చేస్తున్న పాలకులు అమెరికాకు అడుగులకు మడుగులొత్తుతున్నారని ఆరోపించారు.స్వతంత్ర ఉద్యమం నుండి అనేక ప్రజాసంఘాల పేరుతో ప్రజలకు సేవ చేస్తూ కమ్యూనిస్టు పార్టీలు ముందున్నాయన్నారు.వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచానికే ఒక మైలురాయిలుగా మిగిలిందన్నారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ పోరాటం లో వేలాదిమంది కమ్యూనిస్టులు బలిదానమయ్యారని. లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచడం జరిగిందన్నారు. కానీ ఈరోజు ఆ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్ బిజెపి సంస్థలు ఆ పోరాటానికి మేమే నిజమైన వారసులమని చెప్పుకోవడం సిగ్గు సెట్ అన్నారు.ఆ పోరాటం జరిగినాడు ఆర్ఎస్ఎస్ బిజెపి పార్టీలు అడ్రస్ లేవని ఎద్దేవా చేశారు.ఈ దేశంలో ఆర్థిక సామాజిక రాజకీయ సమస్యలు పరిష్కారం అవ్వటానికి కమ్యూనిస్టు పోరాటాలే ఏకైక మార్గమని రానున్న కాలంలో కమ్యూనిస్టు కార్యకర్తలు ఈ పోరాటంలో ముందుండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునుగంటి రాజన్న,సుర్నపు సోమయ్య,కుంట ఉపేందర్, కందనూరి శ్రీనివాస్,మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్,నాయకులు బాణాల రాజన్న,దుండి వీరన్న,జిన్న లచ్చయ్య, బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్,కొండ ఉప్పలయ్య, దొంతు మమత,తదితరులు ఉన్నారు.

## గిరిజన జర్నలిస్టుల డిమాండ్ నెరవేర్చాలి

### - గుడిపూడి నవీన్ రావు



మరిపెడ,మే 26,మేజర్ న్యూస్(సూర్య): ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల డిమాండ్ నెరవేర్చాలని మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు.వారి స్వగ్రామం బీచ్ రాజుపల్లి మరిపెడ గిరిజన జర్నలిస్టులతో కలిసి టిడబ్ల్యూజేఏ రెండవ మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు వృత్తితోపాటు ఆరోగ్యం కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ప్రభుత్వానికి ప్రజల వారధిగా నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజే మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మాలోతు తిరుపతి నాయక్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోడ శ్రీను,ఈసీ మెంబర్లు శ్రీ కుమార్,ప్రవీణ్,రాజు ఉన్నారు

## తెలంగాణ ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేసిన ఉద్యమకారులకు ధన్యవాదములు

### తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక మండల అధ్యక్షుడు సింగ మహేందర్ రాజ్



పాలకుర్తి మే 27 మేజర్ న్యూస్ (సూర్య)ఈనెల 25 ఆదివారం రోజున పాలకుర్తిలో మండల కేంద్రం లో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను సాధించుట కొరకు చలో పాలకుర్తి ఉద్యమకారుల ఆవేదన సదస్సును విజయవంతం చేసిన ప్రతి ఒక్క ఉద్యమకారుడికి పేరుపేరునా పాలకుర్తి మండల తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని మండల అధ్యక్షుడు సింగ మహేందర్ రావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు ఇదే స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమకారుల హక్కులను సాధించుకునే దిశగా వెళ్లాలని, ఉద్యమకారులు అందరూ ఐక్యంగా ఉండాలని ఆయన కోరారు. ఈ సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్క వక్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూల ప్రభాకర్ గౌడ్,సింగరపు దీపక్, పొలాస సోమయ్య, లావుడ్య రవి,యతిపతి శ్రీకాంత్, ఎడవెల్లి దండయ్య, గజ్జి సంతోష్ కుమార్, గుగ్గిళ్ల ఎల్లన్న,రేపాల అశోక్, కొత్తకొండ వాసు, కడుదుల నిరంజన్ రెడ్డి,కొండోజు వేణు,ఎడవెల్లి కోమురమల్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం.




బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య మే 27.బయ్యారం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం బయ్యారం సొసైటీ మీటింగ్ హాల్ లో రైతులకు కోసం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ వ్యవసాయ శాఖ జిల్లా అధికారి విజయ నిర్మల, కేవీకే మల్యాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి, మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు హాజరై రైతులకు వానాకాలం సాగులో మెలుకువలు,పాటించవలసిన జాగ్రత్తలు రైతులకు తెలియజేశారు.అదే విధంగా జిల్లా వ్యవసాయ అధికారి పచ్చి రొట్టె విత్తనాలు పంట మార్పు గురుంచి రైతులకు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా బయ్యారం పాక్స్ చైర్మన్ మధుకర్ రెడ్డి పాల్గొని రైతులకు రసాయనిక ఎరువులు వాడకం, యూరియా వాడకం తగ్గించవలసిందిగా రైతులకు సూచించారు. అదే విధంగా కేవీకే మల్యాల కో ఆర్డినేటర్ మాట్లాడుతూ విత్తన శుద్ధి ఎంపిక గురుంచి, వరిలో వెదజల్లే పద్ధతి లో కలుపు, యాజమాన్యం గురుంచి రైతులకు తెలియజేశారు.వానాకాలం సాగుకు రైతులు సన్నద్ధం కావల్సిందిగా సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమనికి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న,కెవికే ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి,మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు,ఏఓ రాజు,బయ్యారం మండల వ్యవసాయధికారి రాంజీ,కేవీకే మల్యాల శాస్త్రవేత్తలు క్రాంతికుమార్,రాంబాబు,వ్యవసాయ విస్తరణఅధికారులురచన,తేజస్వి,అఖిల్,ఫయాజ్,నాగరజు,రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు మునీర్ మృతి పత్రికా రంగానికి తీరని లోటు



### టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కొత్తగూడ మండల అధ్యక్షుడు ఎస్ .కె. సల్మాన్ పాషా.

కొత్తగూడ, మే 27 (మేజర్ న్యూస్ (సూర్య)సీనియర్ జర్నలిస్టు, కాలమిస్టు మునీర్,కు,టీయూడబ్ల్యూజే(ఐజేయూ) కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ని గ్రామ పంచాయితీ ఆవరణంలో మునీర్ చిత్ర పటానికి నివాళ్ళు అర్పించి సంతాపం ప్రకటించింది..ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల అధ్యక్షుడు ఎస్ .కె. సల్మాన్ పాషా మాట్లాడుతూ..గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ తో మృతిచెందారు. మునీర్ తన ఊపిరి కోల్పోయే నాలుగైదు రోజుల ముందువరకూ అనునిత్యం ప్రజా సమస్యలపై, జాతీయ, అంతర్జాతీయ పరిణామాలపై, సింగరేణి కార్మికుల ఇబ్బందులపై పనిచేశారు అని,దేశంలో ఏ మారుమూలన ప్రజలకు అన్యాయం జరిగినా తన కలంతో ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. సింగరేణి ప్రాంతంలో దిక్కు మొక్కు లేని జనం మునీర్ మృతితో ఓ పెద్ద దిక్కును కోల్పోయినట్టయింది. ప్రజల కోసం, తెలంగాణ కోసం నిలబడి కొట్లాడినవాడు మునీర్. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగంగా హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 10 వేల మంది జర్నలిస్ట్ లతో నిర్వహించిన సభకు మునీర్ అధ్యక్షత వహించారు.తెలంగాణ ఉద్యమంలో సింగరేణి జేఏసీ చైర్మన్ గా పని చేశారు. ఆంధ్రజ్యోతి , వెలుగు, నమస్తే తెలంగాణ, జనం సాక్షి పత్రికలో బ్యూరో చీఫ్, కాలమిస్ట్,గావ్యవహరించారు..హక్కుల సాధన కోసం సింగరేణి ఉద్యోగాన్ని సైతం వదులుకున్నారు.'న్యూస్ ఈజ్ పీపుల్.పీపుల్స్ ఆర్ మై లైఫ్' అనే సరికొత్త నినాదాన్ని ఎత్తుకున్న మునీర్. లేకపోవడం జర్నలిస్టు లోకానికి తీరని లోటని సల్మాన్ అన్నారు..కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.. వర్కింగ్ జర్నలిస్టుల తో పాటు తుడుం దెబ్బ, ఎమ్మార్పీఎస్, పి వై ఎల్, రంగాల నాయకులు కూడా పాల్గొని మునీర్ చిత్రపటానికినివాళులర్పించడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా నాయకులు శెట్టి పరశురాం, మహమ్మద్ అజ్మీర్, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూణెం సందీప్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య, పి వై ఎల్ నాయకులు రాయుడు, ఐజేయు ముఖ్య సలహాదారుడు బొజ్జ సునీల్, మండల ప్రచార కార్యదర్శి రాకేష్ వర్మ, చాపల శ్రీనివాస్,నాంపల్లి రాజ్ కుమార్, ఈక నరేష్ , తాటి సుదర్శన్, దేవేందర్, వినయ్, దేసు వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



పాలకుర్తి మే 27 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన దామెర మహేందర్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని 'ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ' ప్రతినిధుల బృందం మంగళవారం పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆ కుటుంబానికి స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా 50కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు బిర్రు సోమేశ్వర్, ముస్కు కేశవరావు,ఏదునూరి మదర్, తోడుసు మల్లేష్,జక్కుల రాజు,అనంతుల పురుషోత్తం,యార రాజు, బిర్రు వెంకటేశ్వర్లు, అనుముల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ రాజీవ్ యువ వికాసం పథకం వచ్చేలా కృషి చేయాలి





జనగామ టౌన్ మే 27(సూర్య):–బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీసులో గల బీసీ సంక్షేమ డెవలప్మెంట్ జిల్లా అధికారి బి. రవీందర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లాంటి షరతులు లేకుండా రాజీవ్ యువ వికాసం కోసం అప్లికేషన్ చేసుకున్న వారందరికీ సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా లబ్ధిదారులకు పథకాన్ని అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం తరఫున విజ్ఞప్తి చేయడం జరిగింది. ధర్మపురి శ్రీనివాస్.బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల....



నడి కూడ మే 27 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండలం, నర్సక్క పల్లి గ్రామానికి చెందిన ఆమదాపురం శంకర్రావు అకాల మరణం చెందగా విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళు లర్పించి,బాధితుడి కుమారులు రాజు,శ్రీనివాస్,శ్రీధర్ మరియు వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఓదార్చి,పరామర్శించారు. అనంతరం ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటు విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోటె చిరంజీవి, రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు,మాజీ ఉపసర్పంచ్ ధర్మారావు,నాయకులు కోడె పాక అన్న మొగిలి, కోడెపాక సారయ్య, ఐలయ్య,జూపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 'కల్యాణ లక్ష్మి' పథకానికి శ్రీకారం చుట్టిన కేసీఆర్



జనగామ టౌన్ మే 27(సూర్య):–గత పదేళ్లలో దారిదాపుగా 12లక్షల మందికి అందచేశాం.నిరంతరం పేదల కోసం కొట్లాడుతాను.అది నా భాద్యత మద్దూర్ లో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మద్దూర్ కళ్యాణ లక్ష్మి పథకాన్ని కేసిఆర్ మొదలు పెట్టారు..ఈ ప్రభుత్వం కొనసాగిస్తుంది..గత పదేళ్లలో దారిదాపుగా 12లక్షల మంది లబ్ధిదారులకు చెక్కులను అందచేశామని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మద్దూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మద్దూర్ మండలం సంబందించిన 21మంది లబ్ధిదారుల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందచేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే డా. పల్లా మాట్లాడుతూ.తెలంగాణ సాయుధ పోరాటం నుంచి ఈనాటి వరకు కష్టాలు లేకుండా ఉండేలా కొట్లాడిన ప్రాంతం మద్దూర్.మద్దూర్ లో సరైన రోడ్లు, సౌకర్యాలు లేకపోవడంతో సంబందింత మంత్రి సీతక్క ని రిక్వెస్ట్ చేసా..తమరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆనాడు కెసిఆర్ తమ నియోజకవర్గం ఎలా నిధులు ఇచ్చారో మాకు కూడా అలానే కచ్చితంగా నిధులు ఇవ్వాలని కోరాను.ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యే గా వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి నాకు తప్పకుండా నిధులు ఇవ్వాలి. అందులో మొట్టమొదటి సారిగా మద్దూర్ మండలంకు ఇవ్వాలని విజ్ఞప్తి చేసాను.ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేసేలా చర్యలు తీసు కోవాలి..కళ్యాణి లక్ష్మితో పాటు తులా బంగారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.కళ్యాణలక్ష్మి పథకం కెసిఆర్ మొదలు పెట్టారు..ఈ ప్రభుత్వం కొనసాగిస్తుంది.పెళ్లి చేయలేక చాలా కుటుంబాలు ఆర్థిక పరిస్థితిలతో ఇబ్బంది పడుతున్నారని ఆలోచనతో సీఎం కెసిఆర్ మన రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా మొదలు పెట్టారు.టిగల్ చెరువులు నింపేందుకు కార్యక్రమం చేపట్టాం.తరిగొప్పుల దగ్గర నుంచి గండి రామారం ద్వారా పైప్ లైన్ ద్వారా కూటిగల్ వస్తుంది.


ఈ సీజన్ లో నీరు వచ్చేటట్టు ప్రయత్నం చేస్తున్నాను.గండి రామారం నుంచి కట్కూర్ కు పోయే పైప్ లైన్ నుంచి తరిగోప్పుల మండలంలోని 15 గ్రామాలకు కాకుండా మద్దూర్ లో కూటిగల్ చెరువు నింపడానికి ఆనాడు కెసిఆర్ తీసుకోచ్చిన పనులను ఈ ప్రభుత్వం కొనసాగిస్తుంది.గ్రామాల్లో అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేలా చర్యలు చేపడుతున్నాం.గ్రామాల్లో ఏమి ఇబ్బంది ఉన్న ప్రభుత్వం హాస్పిటల్ కు వెళ్ళండి..వీద్యం విషయంలో ప్రభుత్వ ప్రభుత్వ హాస్పిటల్ కాకుండా నీలిమ హాస్పిటల్ సేవలు కూడా ఉపయోగించుకోండి.రాష్ట్రంలోనే అత్యధికంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి చేసింది జనగామ నియోజకవర్గమే.నీలిమ హాస్పిటల్ ద్వారా డిసెంబర్2023 ఇప్పటి వరకు వేలాది మందికి వైద్యం అందిస్తున్నాం.పేద ప్రజల కోసం నిరంతరం కొట్లాడుతాను.. అనంతరం మద్దూర్ అభివృద్ధి కి, ఏమైనా వ్యక్తి గత పనులు కూడా చేసి పెడతానని భరోసా ఇచ్చారు.

# మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు



జనగామ టౌన్ మే 27(సూర్య) :–జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచన మేరకు... మంగళవారం రోజున జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల పూలమాల ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలను గుర్తు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గంగం నర్సిరెడ్డి, జనగామ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీలత, మహమ్మద్ జోయల్,జనగామ మండల ప్రధాన కార్యదర్శి గాదె అనిల్,మైనార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్ , మహ్మద్ సలీం, వికలాంగుల సంఘం నాయకులు మేకల సమ్మయ్య,జనగామ పట్టణం జనగామ పట్టణంలోని వివిధ వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్,ఉప్పు ఉపేందర్, ఆరేళ్ల విజయకుమార్, కడారు ప్రవీణ్ కుమార్, మిద్దెపాక స్టాలిన్, గాదెపాక ప్రసాద్, మహమ్మద్ ఆజాం, మల్లోజు గిరిబాబు, మహమ్మద్ కమాలుద్దీన్, నోముల సోమయ్య, మంతపురి ప్రకాష్, జనగామ మండల నాయకులు బక్క శ్రీనివాస్, జనగాం పట్టణ నాయకులు మోర్తాల ప్రభాకర్, నోముల రాజు, బైరగోని రఘు, జిల్లెల్ల విక్రం, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సర్దార్ పటేల్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డ్ గ్రహీతగా అచ్చ సుదర్శన్




నడి కూడ మే 27 మేజర్ న్యూస్ సూర్య:నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న అచ్చ సుదర్శన్ కు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు గ్రహీతగా ఎన్నిక కావడం జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని గుజరాత్ రాష్ట్రంలోని ఉంజా పట్టణంలో ఈ అవార్డు కార్యక్రమం జూన్ 5వ తారీఖున జరుగుతుందని ఆరోజు అవార్డు అందజేయడం జరుగుతుందని ఆ సంస్థ అధ్యక్షులు శైలేష్ కుమార్ తెలియజేశారు. ఈ అవార్డుకు భారతదేశంలోని 13 రాష్ట్రాలలో పనిచేస్తున్న ఇన్నోవేటివ్ టీచర్స్ ను తెలుసుకొని తెలంగాణ నుండి అచ్చ సుదర్శన్ ను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.అచ్చ సుదర్శన్ పాఠశాలలో వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తూ, విద్యార్థులను తీర్చి దిద్దుతున్న క్రమాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని ఈ అవార్డుకు అచ్చ సుదర్శన్ ను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.

## గుడిసెలో ఉంటున్నాం ఇందిరమ్మ ఇల్లు తో భరోసా కల్పిస్తే ఇళ్లు నిర్మించుకుంటాం అధికారులను వేడుకుంటున్న అర్షం నాగమల్లు



ఆత్మకూరు మే 27, మేజర్ న్యూస్ (సూర్య):పూరి గుడిసెలో ఉంటున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఆర్థిక సహాయం చేస్తే ఇల్లు నిర్మించుకుంటామని అర్షం నాగమల్లు అధికారులను వేడుకుంటున్నారు. ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన అర్షం నాగమల్లు తనకు గుంట భూమి కూడా లేదని రోజు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నానని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ళు పథకానికి నేను పూర్తి అర్హుడనని అధికారులు నా యొక్క ఇళ్ళు ను పరిశీలించి నాకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని వేడుకుంటున్నానని తెలిపారు.

# విత్తన,ఎరువులు, పురుగుమందుల డీలర్లకు అవగాహన






కేసముద్రం, మే 27: కేసముద్రం రైతు వేదిక యందు మంగళవారం కేసముద్రం,ఇనుగుర్తి మండలాల విత్తన, ఎరువుల, పురుగు మందుల డీలర్లకు వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ,పోలీస్ శాఖల ఆధ్వర్యంలో వానాకాలం 2025-26 సీజన్ రైతులకు విత్తనాల, ఎరువుల పంపిణీ మీద సమాయత్తం చేయడానికి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూ బాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ.శ్రీనివాసరావు, కేసముద్రం మండల తహసీల్దార్ వివేక్, ఇనుగుర్తి మండల తహసీల్దార్ రవీందర్, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న, ఇనుగుర్తి మండల వ్యవసాధికారి బి.మహేందర్ హాజరై పలు సలహాలు సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా మానుకోట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ..ప్రతి డీలరు ఎరువులు, పురుగు మందులు, విత్తనాల రిజిస్టర్లు, బిల్లు బుక్కులు సక్రమంగా మెయింటైన్ చేయాలని సూచించారు. షాపులో స్టాక్ బోర్డు, ఇన్వైసులు, కంపెనీ పీసీలు, ఓ ఫామ్ లు, గోదాం అమెండ్మెంట్లు, లైసెన్స్ లో పొందుపరచు కోవాలని తెలిపారు.ప్రతి డీలరు విత్తనాల,పురుగు మందుల ఎరువుల నియంత్రణ చట్టానికి లోబడి క్రయవిక్రయాలు జరపాలని, ప్రతి రైతుకు విధిగా బిల్లులు ఇవ్వాలని, ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన కంపెనీ విత్తనాల ను మాత్రమే విక్రయిం చాలని,విత్తనాల ఎరువుల నిల్వలు ఎప్పటికప్పుడు మండల వ్యవసాయ అధికారికి తెలియజేయాలని సూచించారు.ఎవరైనా డీలరు అనుమతి లేని విత్తనాలు, విక్రయించి నట్లయితే విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేసముద్రం, ఇనుగుర్తి మండలాల తహసీల్దార్లు వివేక్, రవీందర్ మాట్లాడుతూ.. ప్రతి డీలరు విత్తన ఎరువుల పురుగు మందుల నియంత్రణ చట్టాలకు లోబడి వ్యాపారం చేసుకోవాలని సూచించారు.గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు, లూజు పత్తి విత్తనాలు గాని అనుమతి లేని బిజీ-3 పత్తి విత్తనాలు గాని అమ్మినట్లయితే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారి,పోలీసు శాఖ, రెవిన్యూ శాఖ వారికి సమాచారం ఇవ్వాలని వారు సూచించారు.కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ.. ప్రతి డీలరు చట్టానికి లోబడి మాత్రమే వ్యాపారం చేసుకోవాలని సూచించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే సరఫరా చేయాలని, ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన విత్తనాలు మాత్రమే విక్రయించాలని, గడువు దాటిన విత్తనాలు గాని, పురుగు మందులు గాని విక్రయించకూడదని తెలిపారు. ఎవరైనా డీలరు, నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం, ఇనుగుర్తి మండలాల ఎరువుల, విత్తన డీలర్లు, వ్యవసాయ సహకార సంఘ నిర్వాహకులు, ఆగ్రో రైతు సేవా కేంద్రం నిర్వాహకులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం నిర్వాహకులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల అరెస్ట్




పాలకుర్తి మే 27 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలంలోని మాజీ సర్పంచులను మంగళవారం తెల్లవారుజామున పాలకుర్తి పోలీస్ లు ముందస్తు అరెస్టు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాజీ సర్పంచులు రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తారని అనుమానంతో గతంలో చేసినటువంటి ఎన్నో అభివృద్ధి పనులు పెండింగ్ ఉన్నందున తెలంగాణ లో ఉన్న మాజీ సర్పంచుల ఫోరమ్ మరియు వివిధ జిల్లాలో ఉన్న కొంతమంది సర్పంచులు ధర్నాలు చేస్తున్నరని అనుమానంతో అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అరెస్టయిన మాజీ సర్పంచులు మాట్లాడుతూ ఈ చేతగాని ప్రభుత్వం మాజీ సర్పంచుల ఇంటి దగ్గరికి వచ్చి పోలీసులు తీసుకెళ్లడం ఎంతవరకు న్యాయము, సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లించకపోతే మా పోరాటం ఆగదని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు ఏ విధంగా నిర్వహిస్తారో, నిర్వహించిన ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని వారన్నారు. అరెస్టు అయిన వారిలో విస్నూర్ మాజీ సర్పంచ్ నకీర్త యాకయ్య,వల్మిడి మాజీ సర్పంచ్ కత్తి సైదులు, పెద్ద తండా (బి) మాజీ సర్పంచ్ జరుపుల బాలు నాయక్, అయ్యంగారి పెల్లి మాజీ సర్పంచ్ ముస్కు కర్ణాకర్,శాతపురం పెద్ద తండా మాజీ సర్పంచ్ బాలు నాయక్ లు ఉన్నారు.

## సిరిసిల్ల క్యాంపు కార్యాలయం పై దాడి శోచనీయం కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు వాంకుడోత్ తరుణ్ నాయక్..



కేసముద్రం, మే 27: సిరిసిల్లలోని రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు దాడి చేయడం శోచనీయం అని, దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ తరుణ్ నాయక్ అన్నారు. మంగళవారం తరుణ్ నాయక్ మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ కేసు, మిస్ వరల్డ్ అవమాన ఘటన నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే సిరిసిల్లలో మాజీ మంత్రి కేటీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ దాడి చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని నిరంతరం నిలదీస్తామని తరుణ్ నాయక్ పేర్కొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని పర్యవేక్షించిన జనగామ జిల్లా యువజన క్రీడాల అధికారి వెంకటే



పాలకుర్తి మే 27 మేజర్ న్యూస్ (సూర్య)ఈ నెల 1నుండి జూన్ 6వ తేది వరకుహో పాలకుర్తి మండలంలోని చెన్నూర్ ప్రభుత్వం పాఠశాల లో జరుగుతున్న ఉచిత సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరాన్ని జనగామ జిల్లా యువజన క్రీడాకారుల అధికారి వెంకటే సోమవారం పర్యవేక్షించారు. చెన్నూరు గ్రామానికి చెందిన కోచ్ బాలబోయిన సందీప్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ జరుగుతుంది. ఈ శిక్షణ ఏవిధంగా కొనసాగుతుంది, ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులతో మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం మరియు సాయంత్రం గ్రౌండ్ కి వచ్చి ఆటలు ఆడటం వాళ్ళ మానసికంగా, శారీతకంగా ఉత్సాహంగా ఉంటారని, కచ్చితంగా ప్రతి ఒక్కరు క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.సమ్మర్ క్యాంపు ను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొన్న అరకాల సాత్విక్, జోడు మధుకర్ లను ఆయన అభినందించారు.భవిష్యత్ లో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని క్రీడాకారులకు ఆయన తెలిపారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం,, మాజీ సర్పంచ్ భాస్కర్



పెద్దవంగర, మే 27, (సూర్య న్యూస్) మాజీ సర్పంచ్లను అక్రమంగా అరెస్టు చేయడం ఖండిస్తున్నామని గంట్లకుంట మాజీ సర్పంచ్ భాస్కర్ అన్నారు. మంగళవారం హైదరాబాదులో ప్రజా భవన్ నందు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని జరిగే ప్రజావాణి కార్యక్రమానికి వెళ్లకుండా పెద్దవంగర మండలంలోని మాజీ సర్పంచ్ లు అడ్డుకొని స్థానిక పోలీస్ సిబ్బంది అరెస్టు చేయడం హేయమైన చర్యగా భావిస్తూ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. అరెస్టు అయిన వారిలో పోచారం మాజీ సర్పంచ్ లక్ష్మి బాలు నాయక్, ఆర్ సి తండా మాజీ సర్పంచ్ చిలుకమ్మ హేమానాయక్, ముత్య తండా మాజీ సర్పంచ్ బీమా నాయక్, తదితరులు ఉన్నారు.

# వృత్యంతర శిక్షణలో సాంస్కృతిక సారథి బృందాలచే అవగాహన...







మహబూబాబాద్ మే 27 మేజర్ న్యూస్ (సూర్య) ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏకశిలా ఏంజెల్స్ పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణను తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం ద్వారా ఐస్ బ్రేకింగ్ లో భాగంగా గాన కచేరి నిర్వహించి జిల్లాలో బడిబాట కొరకు తర్వాత చేపట్టబోయే కార్యక్రమాల గురించి జిల్లా విద్యాశాఖాధికారి ఏ.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో ప్రజలను చైతన్యవంతులను చేసే కార్యక్రమాలలో భాగంగా రైల్వే స్టేషన్,బస్ స్టేషన్లలో అనౌన్స్మెంట్ ల ద్వారా, చౌరస్తా లలో, ప్రజా సమూహాలు, ఉపాధి హామీ కార్యక్రమం జరిగే ప్రదేశాలలో దండోరాలు, వీధి నాటకాలు (నుక్కడ్ నాటకాలు), ఫ్లెక్సీ ల ద్వారా బడిబాట కార్యక్రమం ఆవశ్యకత ప్రభుత్వ బడులను బలోపేతం కొరకు మహబూబాబాద్ జిల్లాలో వినూత్నంగా ఈ సంవత్సరం నిర్వహిస్తున్న కార్యక్రమంల గురించి ఉపాధ్యాయులకు ఈ పద్ధతుల ద్వారా ఎలా అవగాహన కల్పించాలో తెలియజేశారు. భోజన విరామ సమయంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం వారు సెషన్ సమయాన్ని వృథా చెయ్యకుండా వారి ప్రదర్శనల ద్వారా ఉపాధ్యాయులను ఉత్తేజ పరిచారు.సి డబ్ల్యు సి చైర్మన్ నాగవాణి, సి డబ్ల్యు.సి సభ్యులు వెంకన్న లు లైఫ్ స్కిల్స్ ఎడ్యుకేషన్ పై ఉపాధ్యాయులకు ఎక్స్టెన్షన్ లెక్చర్ నిర్వహించారు పోక్సో, లైంగిక వేధింపులు, హ్యూమన్ ట్రాఫికింగ్ తదుపరి అంశాల పట్ల అవగాహన కల్పించారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు ఎస్ సురేష్ ఎస్ఆర్పి శిక్షణ శిబిరాన్ని పరిశీలించి ప్రయోగాలను విద్యార్థులకు ఏ విధంగా చేసి చూపాలో ఉపాధ్యాయులతో ప్రయోగాలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ఆజాద్, జిల్లా సైన్స్ అధికారి బి. అప్పారావు, ఎనిజి మందుల శ్రీరాములు, సతీష్, ప్రవీణ్,సదయ్యలు పాల్గొన్నారు.

# చిలుక ప్రవీణ్ పై కేసు నమోదు చేయాలి....




మహబూబాబాద్ మే 27 మేజర్ న్యూస్ (సూర్య)ప్రవక్త హజ్రత్ మహమ్మద్ సల్లల్లాహు వాఅలైహి వసల్లం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యు - న్యూస్ , యూట్యూబర్ జర్నలిస్ట్ చిలుక ప్రవీణ్ పై కేసు నమోదు చేయాలని జిల్లా వక్ఫ్ బోర్డు పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఎక్బాల్ అన్నారు. చిలుక ప్రవీణ్ మహమ్మద్ ప్రవక్త (స అ)పై చేసిన వ్యాఖ్యలు అనుచితమైనవనీ, ప్రవీణ్ వాడిన భాషను సభ్య సమాజం అసహ్యించుకుంటుందని అన్నారు. ప్రవీణ్ వ్యాఖ్యలు సమాజంలో మతసామరస్యానికి, శాంతికి భంగం కలిగించే విధంగా ఉన్నాయని అంతే గాక ముస్లిం సమాజం యొక్క మనోభావాలను గాయపర్చున్నాయని పేర్కొన్నారు. ఇస్లాం ను అవమాన పరుస్తూ చిలుక ప్రవీణ్ మహమ్మద్ ప్రవక్త (స అ) పట్ల చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ, జిల్లా వక్ఫ్ బోర్డు పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణ ముస్లింలు, ముఫ్తీలు, మత పెద్దలు,వివిధ మస్జిద్ ఇమాములు, మౌజనులు, భారీ సంఖ్యలో యువత మంగళవారం చిలుక ప్రవీణ్ పై కేసు నమోదు చేయాలని మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారికి ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్, ముఫ్తీ ఆలంగిర్, హఫీజ్ అబ్దుల్ హమీద్ , సయ్యద్ అహ్మద్ రీజ్వీ , మహమ్మద్ వాహెద్ , అసద్ అలీ ఖాన్ , ఫజల్, షేక్ చాంద్, సాబీర్ హుస్సేన్, నదీమ్ ఖాన్, జాకీర్, ముబీన్, ఇలియాస్, ఇర్ఫాన్, సయ్యద్ గోరీ,ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణానికి స్థల పరిశీలన



భీమదేవరపల్లి, మే 27(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో జడ్పీ సీఈవో విద్యాలత మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని ముల్కనూర్, మల్లారం గ్రామాల్లో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను పరిశీలించారు. మొక్కలను సంరక్షించాలని, నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలను పెంచాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో డ్రైనేజీల పరిశుభ్రత కోసం కమ్యూనిటీ సోక్ పిట్ లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో ఎంపీడీవో వీరేశం, ఏపీఓ కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శులు జంగం పూర్ణచందర్, రాజ్ కుమార్, ఉపాధి హామీ సిబ్బంది రవి, లావణ్య, కృష్ణ, శ్వేత తదితరులు ఉన్నారు.

## ప్రతి అమావాస్యకి అన్నదానం..... 24 సంవత్సరాలుగా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం...





మహబూబాబాద్,మే 27 (మేజర్ న్యూస్ సూర్య)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనే ప్రముఖ వ్యాపారవేత్తగా, ప్రజా సేవకుడిగా, ఆపదలో ఆపన్న హస్తంగా పేరు గడిచిన ప్రముఖ వ్యాపారవేత్త ఓం నారాయణ లోయ జిల్లా కేంద్రంలోని మార్వాడి బజార్లో గల ఆయన ఇంటి ముందు ప్రతి అమావాస్యకి పేద ప్రజలకి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం గత 24 సంవత్సరాలుగా ఆనవాయితీగా కొనసాగుతుంది. మంగళవారం అమావాస్య కారణంగా ఓం నారాయణ లోయ అన్నదాన కార్యక్రమం కొనసాగించారు. ఈ సందర్భంగా ఓం నారాయణ మాట్లాడుతూ మనం సంపాదించిన దాంట్లో ఎంతో కొంత బీద, పేద ప్రజలకు ఏదో ఒక రూపంలో సహాయం చేయాలనే ఉద్దేశంతో తాను గత 24 సంవత్సరాల క్రితం అన్నదాన కార్యక్రమం ప్రారంభించినట్లు, ప్రతిసారి అన్నదాన కార్యక్రమంలో సుమారుగా 200,300 మంది బీదవారికి అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మదన్ గోపాల్ లోయ, సీనియర్ జర్నలిస్టు పెనుగొండ రామారావు, ఓం నారాయణ లోయ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తలసరి ఆదాయం రెట్టింపైతే ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు ఎందుకు ఆపలేదు






### చివరి వరకు పోరాడేది కమ్యూనిస్టులే
### వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి
### పత్తి విత్తనాలు ఎరువుల పంపిణీలో ప్రభుత్వం విఫలం
### సిపిఐ (ఎం) జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం
### ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్

దేవరుప్పుల మే 27 మేజర్ న్యూస్ (సూర్య):సమాజం కోసం, సమస్యల పరిష్కారం కోసం పనిచేసేది కమ్యూనిస్టులే అని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలో సీపీఐ (ఎం) జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్. అనంతరం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఎండి అబ్బాస్ పాల్గొని మాట్లాడారు. సేవకు, త్యాగానికి ప్రతిరూపం కమ్యూనిజం అన్నారు. ముందస్తు వర్షాలతో వరి ధాన్యం కొనుగోళ్లు లేక పత్తి విత్తనాలు ఎరువులు అందుబాటులో లేక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యం నిల్వలపై చేతులెత్తె ప్రయత్నం చేస్తున్నదని, ఎరువుల సబ్సిడీ నిలిపివేసి తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపుతుందన్నారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి చర్చలు జరిపి ప్రాణనష్టం జరగకుండా చూడాలని కోరారు. మావో నంబాల కేశవరావు ఎన్కౌంటర్ ఆ తర్వాత మృతదేహాన్ని ఖణనం చేయాలన్న కుటుంబానికి ఇవ్వం అనే విధంగా ప్రభుత్వాలు ఉన్నాయని మండిపడ్డారు. ఆపరేషన్ సింధూర్ గొప్ప పరిణామమని, అదేవిధంగా కేంద్ర పార్టీ వ్యక్తిగత ప్రచారంగా దేశ ప్రజల డబ్బును వృధా చేస్తూ కోట్ల రూపాయలను ఖర్చు చేయడం సిగ్గుచేటన్నారు. అదే డబ్బును టెర్రరిస్ట్ లను ఏరివేయడంతో ఖర్చు చేయాలని, పహల్గాం నిందితులను ఇప్పటివరకు తట్టుకోకపోవడం సిగ్గుచేటన్నారు. పోరాటాలతో పుట్టుకొచ్చిన పార్టీ నేటికీ అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తోందని చెప్పారు. దోపిడీకి వ్యతిరేకంగా, వర్గ ప్రయోజనాల కోసం నిస్వార్థంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుత రాజకీయాలన్నీ డబ్బుతో ముడిపడి ఉన్నాయని, తాత్కాలిక ప్రయోజనాలు ఆశ చూపి బూర్జువా పార్టీలు అధికారంలోకి వస్తున్నాయని విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత వస్తువులపై 25 శాతం రుసుం విధించడం దేశ ప్రజలకు ఇబ్బందిగా మారిన మోడీ ప్రభుత్వం సమస్యలను పట్టించుకోకుండా ప్రచారాలకు ఎక్కువ విలువ ఇస్తున్నారని అన్నారు. త్వరలోనే ప్రజల సహకారంతో ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుగుతామని అన్నారు. పాలకుల దోపిడీని నిర్మూలించేందుకు అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమిస్తామని, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ జిల్లా కార్యదర్శి మొకు కనకారెడ్డి కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య సాంబరాజు యాదగిరి రాయపర్తి రాజు రాయపర్తి సోమయ్య బొట్ల శేఖర్ మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి నాయకులు రెడ్డిరాజుల నారాయణ గడ్డం యాదగిరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం సబ్ డివిజన్ లో విద్యుత్ శాఖ డి ఈ సమీక్షా సమావేశం..

కేసముద్రం, మే 27:కేసముద్రం మండల కేంద్రంలో మంగళవారం విద్యుత్ శాఖ డిఈ విజయ్ సబ్ డివిజన్ సమీక్షా సమావేశం నిర్వహించడం తో పాటు విద్యుత్ సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. అదేవిధంగా వినియోగదారులకు విద్యుత్ పట్ల అవగాహన పెంచాలని దానికి తగిన కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. విద్యుత్ వల్ల జరిగే ప్రమాదాలు తడి చేతులతో మోటార్ స్టాటర్ ఆన్ చేయుట, బట్టలు అరవేయుటకు జె ఈ వైర్ (ఇనుప) వాడకుండా ప్లాస్టిక్ తాడు వాడాలని సూచించారు. విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు బిగించడం వలన 15 శాతం విద్యుత్ ఆదా అవుతుందని తెలిపారు. ఆటోమేటిక్ స్టార్టర్లు వాడటం వలన ట్రాన్స్ఫార్మర్ల మీద ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. సిబ్బంది భద్రత కోసం ఎల్ సీ ఆప్ రూపొందించారని దానిని సక్రమంగా వాడి విద్యుత్ సిబ్బంది ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. మేనేజ్మెంట్ రూపొందిం చిన వాట్సాప్ విద్యుత్ సమస్యల పరిష్కార ప్రక్రియను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. వాట్సాప్ ఎలక్ట్రిసిటీ సహాయం కోసం 79016 28348 నెంబర్ కు వాట్సాప్ లో హాయ్ అని మెసేజ్ పెట్టి విద్యుత్ సేవలు పొందాలని డి ఈ



విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డీ ఈ ప్రశాంత్, కేసముద్రం ఏ ఈ రాజు, సబ్ ఇంజనీర్ కరుణాకర్, కేసముద్రం సబ్ డివిజన్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రేషన్ డీలర్లు



భీమదేవరపల్లి, మే 27(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల నూతన తహసిల్దార్ గా రాజేష్ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆయనను మండలంలోని పలువురు రేషన్ డీలర్లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. చౌక దుకాణ డీలర్లకు ఏ సమస్య ఉన్న తమకు తెలియజేయాలన్నారు. ఇందులో రేషన్ డీలర్లు బుగ్గ సుధీర్, సదానందం, స్రవంతి, గుడికందుల రాజు ఉన్నారు.

## అమెరికా పర్యటనకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎర్రబెల్లిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు





దేవరుప్పుల మే 27 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అమెరికా పర్యటనకు వెళుతున్న సందర్భంగా మంగళవారం బంజారాహిల్స్ లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు. మాజీ మంత్రి ఎర్రబెల్లిని కలిసిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ వడ్లకొండ వినయ్ మండల యువజన నాయకులు నలగూరి పరశురాములు తదితరులు ఉన్నారు.

# మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీ పేరుతో అధిక మొత్తంలో డబ్బులను మోసం చేసిన వాళ్లను పట్టుకున్న కాజీపేట పోలీసులు



కాజీపేట మే 27 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పోలీస్ స్టేషన్లో కాజీపేట ఏసిపి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాజీపేట మండల పరిధిలోని చిన్నచితక వ్యాపారం చేసుకునే వాళ్లను టార్గెట్ చేసుకొని సుమారు 70 మంది జమ చేసుకొని అధికంగా వడ్డీ డబ్బులు వస్తాయని ఆశ చూపి ఆన్లైన్లో ట్రేడింగ్ చేద్దామని కాజీపేట చౌరస్తాలోని ఎస్ ఎస్ కాంప్లెక్స్ లో ఒక ఆఫీస్ ను 2022లో స్థాపించారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ కు చెందినటువంటి విఐపిస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ గ్లోబల్ ఆఫిలీయేట్ బిజినెస్ లో పెట్టుబడి పెడితే 3% వడ్డీ వస్తుందని, మీకు డబ్బు  ఎప్పుడు అవసరమైతే అప్పుడు తిరిగి తీసుకోవచ్చని నమ్మ బలికిన బ్రాంచ్ మేనేజర్ మండల కనకరాజు, కంపెనీ అధికారి దీక్షితులు, బాలకృష్ణ, కె ఎల్ ఎన్ రావు, గుమ్ముల సత్యనారాయణ, కళ్యాణ చక్రవర్తి, సంతోష్ పురని, కంపెనీ సీఈవో వినోద్ కుట్టే, చిన్నాచితక వ్యాపారస్తులను మోసం చేసి వారితో పెట్టుబడులు పెట్టించి దాదాపు మూడు కోట్ల 70 లక్షల రూపాయల వరకు వసూలు చేశారు. అన్నట్టుగానే కొన్నాళ్లు 3% వడ్డీ డబ్బులను సజావుగా చెల్లించి మరి కొంతమందిని కంపెనీలో పెట్టుబడులు పెట్టించుకున్నారు. ఆ కంపెనీ లావాదేవీలు సక్రమంగా లేవని ఇ డి వారు దాడి చేసి ఆ కంపెనీ యొక్క హెడ్ ఆఫీస్ పూనేలో తనిఖీలు చేసి ఆ కంపెనీ యజమానులు అయినా వినకపోతే మరియు వారి కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న 70 మంది పెట్టుబడిదారులు పాపూజీ నగర్ లో ఉంటున్నటువంటి మండల కనకరాజును అడగగా సరైన సమాధానం ఇవ్వకపోవడంతో ఆరూరి రాజయ్య అనే వ్యక్తి ఇచ్చిన కంప్లైంట్ మేరకు కేసు నమోదు చేసి బ్రాంచ్ మేనేజర్ అయినటువంటి మండల కనకరాజును అతనిపై అధికారి అయినటువంటి క్లబ్ ప్రెసిడెంట్ మెరుగు దీక్షితులను అరెస్టు చేయడమైనది. అదేవిధంగా ఈ కంపెనీకి చెందినటువంటి సంస్థలు నల్గొండ భద్రాచలం కొత్తగూడెం హనుమకొండ ఇల్లందు మరియు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కూడా స్థాపించినట్లు విచారణలో తెలిసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన కాజీపేట పోలీసులు ఏ 1 గా వృత్తి రీత్యా మంగలి అయినా మండల కనకరాజు (43), ఏ 2 గా మెరుగు దీక్షిత్ (35) మరి కొంతమంది పరారీలో ఉన్నట్లు, ప్రజలు ఆన్లైన్ మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీలలో గాని, ఇలాంటి అధిక వడ్డీల పేర్లతో మోసాలు చేసే ముఠాల వలలో చిక్కుద్దని కాజీపేట ఏసిపి అన్నారు. ఈ కేసును చేదించినటువంటి కాజీపేట సీఐ వై సుధాకర్ రెడ్డి, ఎస్సై వి నవీన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సర్వేశ్వర్, కానిస్టేబుళ్లు కే శ్రీనివాస్, సిహెచ్ శ్రీధర్, డి భాస్కర్, జి సునీల్ కుమార్, ఎం వినయ్ కుమార్ లను ఎసిపి అభినందించారు.

# మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకోవడం జాతికి గర్వకారణం



**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు హృదయపూర్వక శుభాకాంక్షలు ఎంజెఎఫ్ జిల్లా కోశాధికారి భాషిపాక ఎల్లేష్**

దేవరుప్పుల మే 27 మేజర్ న్యూస్ (సూర్య):నలభై ఏళ్ల ప్రజా సేవా జీవితంలో ముప్పై ఏండ్ల సామాజిక ఉద్యమాన్ని నడిపి, అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేత, ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త, వికలాంగుల పెన్షన్ల ప్రదాత, వృద్ధులు, వితంతువుల బతుకులకు దిక్కై, తెలంగాణ అమరుల వీరుల కుటుంబాల భరోసై, తెల్ల రేషన్ కార్డుదారులకు అన్నం మెతుకై, ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అత్యున్నత పురస్కారమైన పద్మ శ్రీ అవార్డు స్వీకరించిన మందకృష్ణ మాదిగకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఎంజెఎఫ్) జిల్లా కోశాధికారి భాషిపాక ఎల్లేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం జాతికి దక్కిన గొప్ప గౌరవమని, మాదిగల ఆత్మగౌరవానికి గుర్తింపు అని, దళితుల హక్కుల కోసం, మాదిగ సామాజిక వర్గం ఉద్యమానికి చేసిన కృషికి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంజెఎఫ్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.